తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :37 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఆగస్టు 01, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే

# తుది నిర్ణయం

**3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే**

**ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు**




**న్యూఢిల్లీ,31(తెలుగు వెలుగు):** తెలంగాణలో పది మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ మిగతాది 2లో...



**● 15 నెలల పాటు విచారించిన కమిషన్ ● కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరలు విచారణ ● 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్**

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

# సమర్పణ

**హైదరాబాద్,జూలై31(తెలుగు వెలుగు):** కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను మిగతాది 2లో...



## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

- కేంద్రంపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై31(తెలుగు వెలుగు):** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని మిగతా2లో...

**10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం**

## సిద్ధమవుతాం: కెటిఆర్



**హైదరాబాద్,జూలై31(తెలుగు వెలుగు):** పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. "తన పాంచ్ న్యాయ్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేను అనర్హులుగా పరిగణిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ.. సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. రాహుల్ గాంధీ, ఆయన పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి స్పీకర్ పదవిని ఉపయోగించరని నేను ఆశిస్తున్నా. ఈ మూడు నెలల సమయంలో రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో ఉప ఎన్నికల మిగతా2లో...

**ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్**

## పదవీకాలం

**జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు**



2లో



**భారత్-రష్యా బంధంపై**

## ట్రంప్ విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై31(తెలుగు వెలుగు):** భారత్-రష్యా బంధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. భారత్ వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. భారత్-రష్యా మిగతా2లో...

**నలుగురు కొత్త జడ్జిల**

# ప్రమాణం

**ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**



**హైదరాబాద్,జూలై31(తెలుగు వెలుగు):**

తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీ ణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దా ల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహి యుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయ మూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమిం చాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోద ముద్ర వేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

**సిగాచి ప్రమాదంపై**

## హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ



2లో



2లో

**సుప్రీం తీర్పుపై నిపుణులతో**

## చర్చించి నిర్ణయం

**ఎమ్మెల్యేల అనర్హ**

## పిటిషన్‌పై తీర్పు

**● స్వాగతించిన తెలంగాణ బిజెపి**

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంలో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయిం పులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది. కాగా, బిఆర్ ఎస్ నుంచి గెలుపొందిన గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరిలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని సుప్రీంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. మొదట, బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు పాడి కౌశిక్ రెడ్డి, కెవి వివేకానంద తమ పార్టీ తరఫున ఎన్నికై.. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు గత ఏడాది నవంబర్ 22న తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు సూచించింది.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# భారత్-రష్యా బంధంపై ట్రంప్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

మధ్య సన్నిహిత సంబంధాలు, అధిక వాణిజ్యం ఒప్పందాలపై తీవ్రంగా విమర్శించారు. భారత్-రష్యా లావాదేవీల గురించి తాను పట్టించుకోనని..రష్యాతో భారత్ ఏం చేస్తుందో తనకు అనవసరమని అన్నారు. అమెరికా చాలా ఎక్కువ సుంకాల కారణంగా భారత్ తో తక్కువ వ్యాపారం చేసిందని.. భారత్ సుంకాలు ప్రపంచంలో అత్యధికంగా ఉన్నాయని ట్రంప్ అన్నారు. తన సోషల్ మీడియా ట్రూత్ వేదికగా పోస్ట్ చేస్తూ.. "భారత్ రష్యాతో ఏమి చేస్తుందో నాకు ముఖ్యం కాదు. రెండు దేశాలు కలిసి తమ ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయి. రష్యా-USA కలిసి ఎటువంటి వ్యాపారం చేయవు. దానిని అలాగే ఉంచుదాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం సిద్ధమవుతాం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం మేము మా పని మొదలుపెడతాం" అని కెటిఆర్ పేర్కొన్నారు. కాగా, పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



**హైదరాబాద్,జూలై31(తెలుగు వెలుగు):** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసిన ఈసి

**న్యూఢిల్లీ, జూలై31(తెలుగు వెలుగు):** 2025 ఉప రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. జగదీప్ ధన్కడ్ రాజీనామా కారణంగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసినట్లు ఎన్నికల సంఘం గురువారం తెలిపింది. భారత ఉపరాష్ట్రపతిని రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు, లోక్ సభకు ఎన్నికైన సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నికుంటుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్టోరల్ కాలేజీ జాబితాను ఖరారు చేసినట్లు పోల్ అథారిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా అందుబాటులో ఉంటుంది. త్వరలో ఈ జాబితా ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం తెలిపింది. తన పదవీకాలం ఇంకా రెండు ఏళ్లు ఉన్నా.. కొంత ముందుగానే జూలై 21న జగదీప్ ధన్కడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ



**హైదరాబాద్,జూలై31(తెలుగు వెలుగు):** సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు. ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

**హైదరాబాద్,జూలై31(తెలుగు వెలుగు):** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయా నికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంచ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.



# మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

- సిట్‌ను ఆదేశించిన ఎసిబి కోర్టు

**విజయవాడ,జూలై31(తెలుగు వెలుగు):** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు- కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.

# ఎన్డీఎకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

**చెన్నై: జూలై31(తెలుగు వెలుగు):** తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే మాజీ కోఆర్డినేటర్ ఓ పన్నీరుసెల్వం.. ఎన్డీఏ కూటమితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నారు. ఎన్డీఏ నుంచి వీడిపోతున్నట్లు ప్రకటించారు. ఈ మార్పు చోటుచేసుకోవడానికి పూర్వం.. ఇవాళ ఉదయం తమిళనాడు సీఎం స్టాలిన్‌తో పన్నీరుసెల్వం భేటీ అయ్యారు. చెన్నైలోని థియోసోఫికల్ సొసైటీలో స్టాలిన్ మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఆయన్ను పన్నీరుసెల్వం కలిశారు.

# రష్యాలో మరోసారి భారీ భూకంపం

**న్యూఢిల్లీ, జూలై31(తెలుగు వెలుగు):** రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. కురిల్ ఐలాండ్‌లో గురువారం భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. నిన్న కమ్‌చట్కా ద్వీపకల్పంలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అదే ప్రాంతానికి 200 మైళ్ల దూరంలో తాజాగా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస భూకంపాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే, తాజా భూకంపం కారణంగా ఎలాంటి సనామీ హెచ్చరికలూ జారీ కాలేదు.

# ఎమ్మెల్యేల అనర్థ పిటిషన్‌పై తీర్పు

- స్వాగతించిన తెలంగాణ బిజెపి



**హైదరాబాద్, జూలై31 (తెలుగు వెలుగు):** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పును తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు- చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ-లు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

# చికిత్స కొరకు రూ. 1,50,000 ఎల్‌వోసి అందజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల..



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల, మండలం )**ఇటీవల యాక్సిడెంట్ కి గురైన తీవ్ర గాయాలతో చికిత్స కొరకు నిమ్స్ హాస్పిటల్ లో చేరిన వేల్పూర్ మండలం లక్కోర గ్రామానికి చెందిన గంగపల్లి ప్రశాంత్ కు వైద్య ఖర్చుల కొరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రూ. 1,50,000 ఏల్ ఓ సి మంజూరు చేయించి గురువారం హైదరబాద్ లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి కాపీను అందజేశారు. చికిత్స కొరకు ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే వేములకు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మండల పరిధిలోని అచ్యుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. పలువురు విద్యార్థులచేత తరగతి గదిలో బోర్డుపై ఇంగ్లీష్ పదాలను రాయించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. తరగతి నిర్వహణలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. వారితో నేలపై కూర్చొని అక్షరాలు దిద్దించారు. అలాగే చిన్నారులకు అందిస్తున్న ఆహార వంట సరుకులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# శ్రీశైలం మల్లికార్జున స్వామి సన్నిధిలో పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. స్వామివారి కృప పట్ల ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా భగవంతుని ఆశీస్సులు కోరారు. అనంతరం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన వెలమ గదుల సముదాయము ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కొండల రావు తదితరులు పాల్గొని దాతలను సత్కరించి సన్మానించారు.


# పిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు స్పీకర్‌కు ఆదేశాలు...

**మూడు నెలల్లో పిరాయింపు ఎమ్మెల్యేలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి...**

**ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలి...**

**గతంలోనే నోటీసులు ఇచ్చినట్లు స్పీకర్ వెల్లడి**

**న్యాయని నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటా స్పీకర్ గడ్డం ప్రసాద్**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** రాష్ట్రం పార్టీ ఫిరాయించ ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. మూడు నెలల్లోపే శాసనసభ స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పింది. అదేవిధంగా న్యాయస్థానమే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది. 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని ఫన్నీ కామెంట్ చేసింది. అదేవిధంగా కేసులో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును డిస్మిస్ చేస్తూనే.. పార్టీలు ఫిరాయిస్తున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంట్ లో ఓ చట్టం చేయాలని ధర్మాసనం కామెంట్ చేసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తాజాగా.. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించారు. కోర్టు తీర్పును పూర్తిగా చదివాక ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పందిస్తానని తెలిపారు. అదేవిధంగా తీర్పుపై త్వరలోనే న్యాయ నిపుణులతో చర్చిస్తానని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తాము గతంలోనే నోటీసులు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే అన్ని వివరాలను వెల్లడిస్తానని స్పీకర్ ప్రసాద్ కుమార్ కామెంట్ చేయడం సర్వత్రా ఆసక్తి రేపుతోంది.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పేటలో సమ్మాన్ సమారోప్ ఆకాంక్ష మేళ





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మండల కేంద్రం అశ్వారావుపేట రైతువేదికలో సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోప్ ఆకాంక్ష మేళా కార్యక్రమం నియోజకవర్గస్థాయిలో వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరు కావడం జరిగింది. వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న సబ్సిడీ విత్తనాలు, రైతు భరోసా, రైతు బీమా, పీఎం కిసాన్, ఫార్మర్ రిజిస్ట్రీ, ప్రకృతి వ్యవసాయం, అజోల్ల పెంపకం, బయోచార్ డెమో, మునగ సాగుల గురించి రైతులకు వివరించారు. అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ గురించి రైతు వేదికలో ప్రదర్శనను ఎమ్మెల్యే జారె పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యు వివిధ పథకాల గురించి, ప్రకృతి వ్యవసాయం, బయో చార్ అజోల్లా పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. దమ్మపేట రైతు అంకత ఉమామహేశ్వర రావు అయిల్ పామ్ సాగులో తన అనుభవాన్ని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పి రవికుమార్, మండల వ్యవసాయ అధికారులు పి శివరాం ప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి, అరుణ్ బాబు, వినయ్, అనూష, ఎఇఓలు, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, రైతులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రం, మొగల్లపు చెన్నకేశవులు, చంద్రశేఖర్, రాములమ్మ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పక్షపాతం, సామాజిక చైతన్యం చెంది మహేందర్ రెడ్డి

**● ఘనంగా చెంది మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**



షాద్ నగర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది, బీజేపీ నాయకులు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ చెంది మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు షాద్ నగర్ బార్ అసోసియేషన్ హాల్ లో జరగడం జరిగింది. ఈ సందర్భంగా తోటి న్యాయవాదులు మరియు మిత్రులు ఆయనకు పూలమాల వేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుక సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ, న్యాయవాద వృత్తిలో ఆయన చూపుతున్న నిష్ఠ, ప్రజాపక్షపాతం, సామాజిక చైతన్యం గురించి పలువురు న్యాయవాదులు ప్రశంసలు గుప్పించారు. న్యాయ రంగంలో ఆయన అనుభవం, పట్టుదల అనేకమందికి ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో, సుదీర్ఘకాలం సేవలందిస్తూ జీవించాలని అందరూ ఆకాంక్షించారు. వేడుకలో పలువురు న్యాయవాదులు, అభిమానులు పాల్గొన్నారు..

# పోచమ్మ ఆలయంలో నేటి నుంచి ఉత్సవాలు



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 31:** జహీరాబాద్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పోచమ్మ, బాలమ్మ విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా నేటి నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆగస్టు 1 న శుక్రవారం నాడు స్వస్తి, పుణ్యావచన, నాంది,నవగ్రహ పూజతో పాటు పోచమ్మ, బాలమ్మ యంత్రం విగ్రహ ధాన్యాది వాసం, 2వ తేదీన బాలమ్మ, పోచమ్మ దేవతల పూజ, చండి హెూమం, జలాదివాసం 3వ తేదిన సయ్యాది పుష్పవాసం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉంటాయని వివరించారు. ఉత్సవాల చివరి రోజు హౌసింగ్ బోర్డు కాలనీ లోని ప్రతి ఇంటినుండి బోనం సమర్పించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ బోనం సమర్పించే కార్యక్రమం హౌసింగ్ బోర్డు కాలనీ హనుమాన్ మందిర్ నుండి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు ఝరాసంగం మండలం బర్దిపూర్ ఆశ్రమం పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి శ్రీ అవధూత గిరి మహారాజ్,న్యాల్కల్ మండలం ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ దేవగిరి మహారాజ్,మల్లన్న గట్టు ఆశ్రమం పీఠాధిపతి శ్రీ బసవలింగ అవధూత మహారాజ్, మొగుడంపల్లి మండలం ధనసిరి హీరేమట్ ఆశ్రమ 108 పీఠాధిపతి శ్రీ వీరేశ్వర్ శివాచర్య మహారాజ్,న్యాల్కల్ మండలం న్యామతబాద్ ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శివానందగిరి మహారాజ్ ల సమక్షంలో జరుగుతాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు. ఉత్సవాలు జరిగే ఈ మూడు రోజులపాటు అన్న ప్రసాదం ఉంటుందని వారు పేర్కొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె







**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈక్రమంలో మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆర్ పద్మావతి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే గ్రామంలో మిండా చిన్న దుర్గయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆకుల నాగమణి చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వినాయకపురం కళ్యాణమండపం నందు తిరుమల కుంట గ్రామానికి చెందిన చీమకుర్తి శ్రీనివాసరావు కూమారుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తిరుమలకుంట గ్రామంలో పల్లేల తరుణ్‌తేజ చెల్లెలి నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. దమ్మపేట మండలం అంకంపాలెం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఐటీడీఏ భద్రాచలం ఆశ్రమ పాఠశాల నందు 35 సంవత్సరాలు విధులు నిర్వహించి ఉత్తమ వంట మనిషిగా అవార్డు అందుకున్న సోయం రాములమ్మ పదవీ విరమణ వేడుకలో పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి "తపస్యధామ్" ఆశ్రమంలో రక్షా బంధన్ వేడుకలు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** రక్షా బంధన్ అనేది సోదరుల మధ్య మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక దృక్పథంతో ఉంటూ దేవునితో మనకు గల శాశ్వతమైన సంబంధాన్ని గుర్తు చేస్తుందని బ్రహ్మకుమారీస్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జ్ బికె రజని అన్నారు. గురువారం అనపర్తి బ్రహ్మకుమారీస్ తపస్యధామ్ ఆశ్రమంలో రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. స్థానిక కేంద్ర నిర్వాహకురాలు బికె సుశీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ బికె రజని ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మానవులు అసలు స్వభావం అయిన శాంతి, ప్రేమ, స్వచ్ఛత, జ్ఞానం, దయలో ఉండటానికి ప్రతిజ్ఞ చేయాలని తద్వారా మన ప్రతి ఆలోచన, మాట,చర్య ఉన్నతమైనది, దివ్యమైనదిగా మారు తుందన్నారు. రాఖీని కట్టేటప్పుడు మన వ్యర్థ ఆలోచనలు,మాటలు త్యజించి మన బంధాన్ని ఉన్నతమైనదివిగా మార్చే విధంగా ఉండేలా మన ఆలోచనలు ఉండాలని ఆమె సూచించారు. యోగా వైపు మళ్లించే విధంగా తీసుకోవాల్సిన చర్యలు పై బికె రజని ఉపన్యసించారు. అనంతరం పలువురు ప్రముఖులకు బాబా రక్షాబంధనాన్ని ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో దేవారెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీవై పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాం



**• బీసీ వై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్రంలో బీసీవై పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం మేరకు హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.**



బీసీ వై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ గారిచే తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, వికారాబాద్ జిల్లా మాజీ ఎంపీపీ రంగారెడ్డి జిల్లా బీసీ అధ్యక్షులు కే రాములు యాదవ్ , వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు మధు యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు, పాండు యాదవ్ సీనియర్ జర్నలిస్ట్,, యాదవ సంఘం నాయకులు సాయిలు యాదవ్ జర్నలిస్ట్ పాల్గొని కార్యాలయ ప్రారంభోత్సవంలో బోడె రామచంద్ర యాదవ్ గారిని శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భం పురస్కరించుకొని ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమం సిద్ధాంతపరంగా ఉద్దేశం ఏమిటి అని అడగడం జరిగింది బీసీల యొక్క డిమాండ్లతో కమిటీలు వేసి ముందుకు నడుస్తారా లేక బీసీవై పార్టీ ద్వారా కార్యక్రమం మొదలు పెడతారా.... అంటూ ప్రశ్నించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం రావాలంటే ఇది సరియైన సమయమని రాజకీయ ఆర్థిక సాంఘిక సామాజిక న్యాయం కోసం ఏకైక మార్గం పోరాటమే అని తెలుపడం జరిగింది గ్రామీణ ప్రాంతం నుండి హైదరాబాద్ పట్టణం వరకు బిసి ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపడం ధర్మంగా భావిస్తున్నాము ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచుల ఎలక్షన్స్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు రావడం 42% రిజర్వేషన్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తప్పకుండా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పరిధిలో రిజర్వేషన్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఏవో సాకులు చెప్పి మేము కాంగ్రెస్ పార్టీలోనే 42 శాతం సీట్లు ఇస్తామన్నా భావ్యం కాదని ఢిల్లీకి వెళ్లి నాటకాలు ఆడితే 42% రిజర్వేషన్ రాదని క్యాబినెట్ ఆమోదంతో జీవో ద్వారా ఆర్డినెన్స్ పాస్ చేసి 42 శాతం తప్పకుండా బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని లేని పక్షంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా కాంగ్రెస్కు బుద్ధి చెప్పి ఎలక్షన్లు జరగనివ్వమని ఘంటాపథంగా పేర్కొంటూ బోడి రామచంద్ర గారిని తెలపడం జరిగింది. ఖరీదైన విద్య ఖరీదైన వైద్యం పేదలైన బీసీలు లక్షలలో ఉన్న ఖర్చులు భరించలేకున్నారు. బీసీ ఉద్యమం పోరాటం ఏకైక మార్గం అధికార సాధనే ఏకైక లక్ష్యం అని పేర్కొన్నారు. బోడే రామచందర్ యాదవ్ గారు తమ సందేశంలో కులవృత్తులు ముఖ్యంగా బీసీల వృత్తులైన చేపలు పట్టడం విశ్వబ్రాహ్మణులు బంగారు వృత్తి, కట్టేల, ఇనుము పనులు మరియు బీసీ కులాలన్నీ వృత్తులకు దూరమయ్యారు. వృత్తి ధర్మంగా చదువుకు దూరం అవటం ఉద్యోగరీత్యా నిరుద్యోగంగా ఉండడం ఆర్థికంగా చితికి ఇబ్బందుల పాలవుతున్న బీసీలు. రాజ్యాధికారమే అన్నిటికీ పరిష్కారం బీసీ లందరూ ఐకమత్యంతో ఏకం కావాలి ఐకమత్యంతో రాజ్యాధికారం సాధించాలి. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఐకమత్యంతో ఏకమైతే తప్ప రాజ్యాధికారం సాధించడం. సమస్యలను పరిష్కరించుకోవడం సామాజిక రాజకీయ ఆర్థిక సమస్యలను దూరం చేసుకోవడం కష్టంగా ఉందని పేర్కొన్నారు.. మొట్టమొదట బీసీల రాజ్యాధికార సాధన కొరకు బీసీ ఉద్యమమే లేవనెత్తాలని చెప్పడం జరిగింది.

# అభివృద్ధి, చైతన్యం కాంగ్రెస్ ద్విముఖ వ్యూహం







**• షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**• మీనాక్షి నటరాజన్ తో కలిసి ఎమ్మెల్యే శంకర్ పాదయాత్ర • జైబాపూ, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమం**

ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జైబాపూ, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమ అమలుతో పాటు స్థానిక ఎన్నికలకు కేడర్ ను సమాయత్తం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం కార్యక్రమాన్ని చేపట్టింది. అభివృద్ధి, చైతన్యం కాంగ్రెస్ ద్విముఖ వ్యూహం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఏఐసిసి నాయకురాలు మీనాక్షి నటరాజన్ పాదయాత్ర అట్టహాసంగా కొనసాగింది. జిల్లాలోని పరిగి నియోజకవర్గ రంగాపూర్ నుండి పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆమెతో కలిసి నడిచారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఇతర పాఠశాలలో పెద్ద ఎత్తున హాజరయ్యారు. జైబాపూ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శ్రమదానాలు చేయాలని, అక్కడే పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని ఏఐసీసీ నిర్దేశించిందనీ ఈ నేపథ్యంలోనే ప్రతిరోజూ ఉదయాన్నే శ్రమదానం చేయడం, ఆ తర్వాత స్థానిక పార్టీ నాయకులతో సమావేశం కావడం, అనంతరం నడక ప్రారంభించి రోజుకు 10 కిలోమీటర్లు తిరిగేలా షెడ్యూల్ రూపొందించారనీ పేర్కొన్నారు. ఈ 10 కిలోమీటర్ల పరిధిలో వచ్చే గ్రామాల్లోని ప్రజలతో మీనాక్షి మాట్లాడనున్నారు. తద్వారా ప్రభుత్వ కార్యక్రమాల అమలు స్థితిగతులు ఆమె దృష్టికి వస్తాయని, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరిస్తారని వీర్లపల్లి శంకర్ తెలిపారు.

# షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**• షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**• 27వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలతో పనులు • తిరుమల కాలనీ సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్, వెంకటేశ్వర కాలనీ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**• మాజీ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే**

రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 27 వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలు తో తిరుమల కాలనీ సి సి రోడ్డు, అండర్ గ్రౌండ్, వెంకటేశ్వర కాలనీ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శ%శీ%కర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మెరుగైన రోడ్డు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర కాలనీ పర్యటనలో మాజీ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయశ్రీ మురళీ మోహన్(అప్పి), మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాలనీ వాసులు జగదీశ్వర్, విశ్వనాథ్,కొత్త రమేష్,,పోలేపల్లి అంజయ్య గౌడ్, జగన్ గౌడ్ శుక్లవర్ధన్ రెడ్డి,నవీన్ సమీర్,అంజద్ గోరి,వెంకట్ రెడ్డి, రాము, నేతలు అగ్గనూర్ విశ్వం, అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,అందే మోహన్ ముదిరాజ్,,కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, మసూద్ ఖాన్, నవీన్ గౌడ్, సందీప్ గౌడ్,మంగ అశోక్, మంగ మధు, బాలలింగం కుమార్, కొప్పునూరి ప్రవణ్, గోపాల్, బచ్చలి నరేష్, మహమ్మద్, గంగమోని సత్తయ్య , మొక్షిత్, వినెట్ జమీల్, మాధువలు యాదవ్, దిలీప్, నల్లమోని శ్రీదర్, బాల గంగాధర్ తిలక్, సాయి రవితేజ, తదితరులు పాల్గొన్నారు..



## పరిగి కాంగ్రెస్ పాదయాత్రకు కూకట్పల్లి నుంచి తరలి వెళ్ళిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పరిగి నియోజకవర్గంలో టిపిసిసి ఆధ్వర్యంలో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ పాదయాత్రకు కూకట్పల్లి నియోజకవర్గం నుండి టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంయుక్తంగా చేపట్టిన పాదయాత్ర విజయవంతం చేసేందుకు గాను పరిగి నియోజకవర్గానికి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో బండి రమేష్ కలిసి బయలుదేరి వెళ్లారు.

## ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్‌ని ప్రారంభించిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31 తెలుగు వెలుగు:** వికారాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆరోగ్యం మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య మల్టీ స్పెషలిటీ డెంటల్ క్లినిక్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అన్నారు. డెంటల్ క్లినిక్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ లో దంతాలు ఊడిపోయిన, విరిగిన,ఆ స్థలంలో వేరే దంతాలను పెట్టడం జరుగుతుంది. చిన్నపిల్లలకు, పెద్దవాళ్లకు అందరికీ చూడడం జరుగుతుంది. దంతాలకు సంబంధించింది అన్ని విధాలు చూడడం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, వారి బంధువులు, తదితరులు పాల్గొన్నారు.


## సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నేడు గచ్చిబౌలిలోని ప్రధాన కార్యాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు..

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

షాద్ నగర్ పట్టణంలో కుంట్ల నారాయణ రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ నియోజకవర్గ ముద్దు బిడ్డ మచ్చ మనందరి అభిమాన నాయకుడు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



బుగ్గారెడ్డి హాస్పిటల్, కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ అధినేత లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ ప్రెసిడెంట్ లయన్ రవికుమార్ ఆధ్వర్యంలో చిల్కమర్రి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల యందు జోన్ చైర్మన్ లయన్ భయంకర్ రాజు సహకారంతో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణి చేయడం జరిగినది. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగినది. పాఠశాలకి కావలిసిన మంచినీటి పరిశుద్ధ వాటర్ పిల్టర్ ని పాఠశాల సిబ్బంది అడుగగా దానిని ఇచ్చేందుకు క్లబ్ సభ్యులు ఒప్పుకొని అంగీకరించడం అయినది. అందుకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఆనందం వ్యక్త పరచడం జరిగినది. ఈ కార్యక్రమం లో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవి కుమార్, జోన్ చైర్మన్ లయన్ భయంకర్ రాజు, గ్రంథాలయం చైర్మన్, రీజియన్ సెక్రటరీ లయన్ మదన్ మోహన్ రెడ్డి, లయన్ శివ నాగయ్య, లయన్ రామకృష్ణ రెడ్డి, లయన్ లక్ష్మిపతి రెడ్డి, మరియు ఇతర సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, ఉపధ్యాయులు సత్యం, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రిటైర్మెంటుకు పదేండ్లు

- రిటైర్ అయ్యి అప్పుడే పదేండ్లు అయ్యాయా!
- అమ్మో కాలచక్రం ఎంత వేగంగా పరుగెడుతుందో?



అది సరే–ఈ పదేండ్లు ఏంచేశానో చెప్పనేలేదు కదూ– ఓపిక ఉంటే వినండి కాదు–కాదు చదవండి. అది కరోనా కాలం కదా ! ఆ మహమ్మారి తో భౌతికంగా, అక్షరం రూపంలో పోరాటం చేశాను.ఓవైపు బాధ్యతాయుతమైన పౌరుడిగా సామాజిక,రాజకీయ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ–సోషల్ మీడియాలో వంగూరి వాచకం తో నిత్య చైతన్యం చేస్తూ చరిస్తూ,తరిస్తూ, అనుసరిస్తూ, సహధర్మచారిణికుటుంబ సభ్యులకు అండదండగా ఉంటూ,మనుమడు నిక్షిత్, మనుమరాండ్లు ప్రశస్తి,విశిష్ట లతో సరదాగా ఆడుతూ వారసుల నడవడికను సరిదిద్దుతూ,బంధువుల సంబంధ బాంధవ్యాలతో, మిత్రులతో మనసారా మాట్లాడుతూ,శిష్యులకు సలహాలు,సూచనలు,ప్రోత్సాహం అందిస్తూ పదేండ్లు చకచకా గడిచిపోయాయి.పైనున్న అమ్మానాన్న గార్లు, గురువులు,పెద్దల ఆశీష్షులతో,సహధర్మచారిణి,బంధువులు,శ్రేయోభిలాషుల సహకారంతో,శిష్యులు పిన్నల అభిమానంతో గడిచిపోయిన కాలానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా కారకులైన ప్రతియొక్కరికి నిండుమనసుతో కృతజ్ఞతలు తెలుపుతూ–రాబోయేకాలంలో కూడా ఆదరాభిమానాలను కొనసాగించవలసినదిగా కోరుతూ.... .......వంగూరి గంగిరెడ్డి

# పేదింటి పెళ్లికి నిత్యావసరాల అందజేత: ముదిరాజ్ నాయకుల ఔదార్యం..



పేదింటి పెళ్లికి నిత్యావసర సరుకులను అందజేసి ముదిరాజ్ యువనాయకులు తమ ఔదార్యాన్ని చాటారు. తెలంగాణ పోరాట సమితి ముదిరాజ్ అధికార ప్రతినిధి, ఎన్ ఎం ఆర్ యువసేన అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన కుక్కల సత్తయ్య దంపతులకు ఇంట్లో శుభకార్యం నిమిత్తం వీటిని అందజేశారు. బియ్యం, ప్లేట్లు, ఉప్పు ప్యాకెట్లు, నూనె, గ్లాసులు, పసుపు, కారం వంటివి వివాహ కార్యం నిమిత్తం ఉడత భక్తిగా అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని తాము దైవ కార్యక్రమంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నీలం మధు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శమని, ప్రతి ఒక్కరు ఇలాంటి సహాయ సహకారాలను అందించాలని పేర్కొన్నారు. పట్టణ యోధిరాజ్ సంఘం యువత ఉపాధ్యక్షుడు మంగ అశోక్, కాలనీ సభ్యులు కురుమూర్తి గిరి,రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నెల్లికుదురు మండలంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఉద్యమం ఉధృతం

- బీసీలంతా ఏకం కావాలి రాజ్యాధికారాన్ని చేపట్టాలి: వరిపల్లి అనిల్ కుమార్



**మహబూబాబాద్ జులై 31:** జేబీ కన్వెన్షన్ హాల్‌లో బీసీ ఉద్యమ రథసారధి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హరిశంకర్ గౌడ్ అధ్యక్షతన బీసీ రాజ్యాధికార సాధన బహిరంగ సభ గురువారం ఘనంగా విజయవంతం జరిగింది.ఈ సదస్సులో నెల్లికుదురు మండలానికి చెందిన బీసీ యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి మండలంలో బీసీ ఉద్యమం వేగంగా విస్తరిస్తోంది. నెల్లికుదురు మండలంలో ఇప్పటికే బీసీ పొలిటికల్ జేఏసీ కమిటీ ఏర్పాటు చేశాము.త్వరలో ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను నిర్మించి బీసీ హక్కుల కోసం ఉద్యమాన్ని ఊపందిస్తాం అని తెలిపారు. నెల్లికుదురు మండలంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో , బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హరిశంకర్ అధ్యక్షనతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు తుది ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో నెల్లికుదురు మండలం నుండి శరత్ కుమార్, గున్నల వినయ్ గౌడ్, చిట్యాల బాలరాజ్, కనుగుల సురేష్, ఎర్రోళ్ల ప్రకాష్, నాలాపురాజు చెన్నకేశవులు పాల్గొన్నారు.

# బాబన్న.. ఆశీర్వదించన్నా..!

- బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్న కూతురు వివాహానికి ఆహ్వానం
- "పొలిటికల్"గా మొదటి పత్రికను అందజేసిన పాలమూరు



బాబన్న.. ఆశీర్వదించన్నా.. అంటూ షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడు రాజశేఖర్ రెడ్డి కూతురి వివాహానికి ఆహ్వానించారు. గురువారం అంది బాబయ్య స్వగృహానికి చేరుకున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నా సోదరుడు రాజశేఖర్ రెడ్డి కూతురు నిహారిక వివాహానికి సంబంధించి పొలిటికల్ గా మొదటి పత్రికను అందె బాబన్నకు అందజేశారు. ఆగస్టు 13వ తేదీన బుధవారం నైనా కన్వెన్షన్ మెట్రో పిల్లర్ నెంబర్ 850 కూకట్పల్లి హైదరాబాద్ లో జరుగుతుందని ఆయనకు వివరించారు. కుటుంబ సభ్యులతో కలిసి వివాహ ఉత్సవానికి విచ్చేసి నిహారికను ఆశీర్వదించాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానించారు. పత్రికల పంపకాల్లో మొదటి పత్రికను అన్న చేతులకు అందజేసినట్లు పాలమూరు చెప్పుకొచ్చారు..

# ప్రజాస్వామ్యంలో నిర్బంధం హేతుబద్ధం కాదు

- షాద్ నగర్ గిరిజన నాయకుడు ఆకాష్ నాయక్



రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీ సామాజిక వర్గానికి న్యాయం జరగాలని, వారికి మంత్రి పదవిని కల్పించాలని డిమాండ్ చేస్తూ... గిరిజన సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చింది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభా వివరాలను బహిర్గతం చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు.ఈ ఉద్యమానికి ముందస్తు చర్యగా, గిరిజన యువ నేత ఆకాష్ నాయకుడిని జిల్లేడు చౌదరి గూడెం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో నిరసనలు, ఉద్యమాలు హక్కుగా ఉంటే... ముందస్తు అరెస్టులు ఎలా న్యాయసమ్మతమవుతాయి? ఇది ప్రజాస్వామ్యంపై నెరపుదెబ్బ. ప్రభుత్వానికి ప్రజల డిమాండ్ల పట్ల గౌరవం ఉండాలి. లంబాడీలకు రాజకీయంగా న్యాయం జరగాలి. సామాజిక న్యాయం మాటల్లో కాదు.కుర్చీల రూపంలో కనిపించాలంటూ హితవు పలికారు.అంతేకాకుండా, రాష్ట్రంలో వంచిత వర్గాలకు గళం ఇచ్చే గిరిజన ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేశారు. గాంధీభవన్ ముట్టడి శాంతియుతంగా జరుగుతుందని, ప్రభుత్వ మద్దతు లేకున్నా గిరిజనుల హక్కుల సాధన కోసం ప్రజా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

# శ్రమ దోపిడిని వ్యతిరేకిద్దాం

**మహబూబాబాద్ జులై 31**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో అదనంగా రెండు గంటల పని పెంపు రాజ్యాంగ వ్యతిరేకం అని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యం, జిల్లా కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాల పై టి యు సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఆర్టీసీ బస్సు స్టాండ్ నుండి పారెస్ట్ ఆఫీస్, అండర్ బిడ్జి, నెహ్రూ సెంటర్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. రవి, సూర్యం లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులను పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికి పని గంటలు పెంచారని అన్నారు.భారత రాజ్యాంగం వ్యతిరేకం అని అన్నారు.. ఎనిమిది గంటల పని నుండి నేడు 10 గంటల వరకు ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని అమలు కావాలని దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేసారు.ఈ ఇతరులలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న రాష్ట్ర నాయకులు బానోతు రామ్ లాల్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బిక్కు, హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య, రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వడ్లకొండ లక్ష్మయ్య తో పాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముందంపల్లి వీరన్న,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమాగాని సత్యం పాల్గొన్నారు.




# సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31 తెలుగు వెలుగు** :ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్ లో ఉంచుకోవడం సరికాదని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్న.పార్టీ ఫిరాయింపులను నియంత్రించకపోతే ప్రజాస్వామ్యానికి ప్రమాదం, ఓటు వేసిన ప్రజల తీర్పునకు ప్రయోజనం లేకుండాపోయే అవకాశం ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ, స్పీకర్ భారత రాజ్యాంగానికి కట్టుబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారని ఆశిస్తున్నాను. న్యాయ వ్యవస్థను ఎవరు శాసించలేరు, అంతిమంగా న్యాయమే గెలుస్తుంది అన్నారు

# శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్.



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ లో గల శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి, శ్రేయస్సు, మరియు ప్రజల సంక్షేమానికి ఇలాంటి దేవాలయాలు స్ఫూర్తిగా నిలుస్తాయి. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను" అన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం

**రామన్నపేట జులై 31:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల లింగస్వామి కుమారుని పుట్టినరోజు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది

# ప్రెస్ క్లబ్ మోటకొండూర్ నూతన కమిటీ ఎన్నిక

**యాదాద్రి భువనగిరి జిల్లా జులై31:** ప్రెస్ క్లబ్ మోటకొండూర్ మండల నూతన కమిటీని ఆ కమిటీ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా లోడే చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా మానెగల్ల విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా సురపంగా శ్రీనివాస్, కార్యదర్శిగా ఉమా శంకర్, కోశాధికారిగా వంగపల్లి మొగులయ్య, సహాయ కోశాధికారిగా మహమ్మద్ షానూర్ బాబా, సహాయ కార్యదర్శులుగా బోజ్జ రమేష్, పన్నీరు భరత్, నభీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వివాహ,వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరిటికల్ గ్రామానికి చెందిన మోటె అయిలయ్య కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. యాదగిరిగుట్టలో సూర్య పత్రిక విలేకరీ బద్దం అమర్నాథ్ కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వారి వెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచన



**మైదుకూరు జులై 31:-** మైదుకూరు నియోజకవర్గం రైతులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచన లభించడం జరిగింది రైతులకు సరిపడా యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది.. యూరియా కొరత లేదు. . రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రానికి వెళ్లి పట్టాదారు పాస్ బుక్, రికార్డుల సమర్పిస్తే రైతుకు అర్హత ఉన్నంత యూరియా అధికారులు అందిస్తారు. కావున మైదుకూరు నియోజకవర్గంలో కెసి కెనాల్ ఆయకట్టు ఎక్కువగా ఉందని యూరియా అవసరము ఎక్కువ ఉంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. జిల్లాలో యూరియా తగినంత ఉంది.. రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు ఎన్ని బస్తాల అవసరము.. ఆ యూరియా నివేదికను జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి పంపండి అందిస్తామని కలెక్టర్ చెప్పడం జరిగింది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి నేడే యూరియా అందించేలా ఆదేశీలిస్తానని కలెక్టర్ గారు చెప్పడం జరిగింది.కావున రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా రైతు సేవ కేంద్రములో పట్టాదారు పాసుబుక్ రికార్డుతో సంప్రదించండి. అని అన్నారు

# ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం




**ప్రొద్దుటూరు జులై 31:-** మండలంలోని గోపవరం గ్రామంలో వున్న శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గోపావరం పాఠశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగంపై గురువారం అవగాహన కలిగిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వ్యర్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందడమే కాకుండా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పాఠశాల మరియు పరిసరాలను శుభ్రంగా, పర్యావరణహితంగా మార్చవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి.ఇందిర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు సుధారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన జనసేన నేత డా.దాసరి రవిశంకర్

**● నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై మంత్రితో చర్చించమన్న రవిశంకర్**



**వేంపల్లి జులై 31:-**పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి చర్చించినట్లు నియోజకవర్గ జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం జమ్మలమడుగు పర్యటనలో భాగంగా కడపకు వచ్చినటువంటి పర్యటన శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను గురువారం సాయంత్రం జనసేన నాయకులు దాసరి రవిశంకర్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్యాలువకప్పి పూలమాలతో సన్మానించారు.అందులో భాగంగా దాసర్ రవిశంకర్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసం ఆయనతో చర్చించడం జరిగిందని, అలాగే నియోజకవర్గ పరిధిలోని స్థితిగతుల గూర్చి ఆయన వివరించడం జరిగిందన్నారు. చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్ నేతృత్వంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఆగస్టు నెలలో నిర్వహించే పలు సేవా కార్యక్రమాల పోస్టర్ ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు.జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాటంశెట్టి నాగేంద్ర,అతికారి కృష్ణ,జీవి రమణ ,మార్కెట్ యార్డు డైరెక్టర్ లక్ష్మీ భరత్ పాల్గొన్నారు.

# మానవ హక్కులపై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్

**బొమ్మనహళ్ జూలై 31:-**మండల పరిధిలోని, శ్రీధరఘట్ట గ్రామంలో,మండల తహశీల్దార్, మునివేలు,సబ్ ఇన్స్పెక్టర్, నబిరసూల్,గ్రామ ప్రజలతో కలిసి మనవ హక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా,మండల తహశీల్దార్, సబ్ఇన్స్పెక్టర్,మాట్లాడుతూ,మానవ హక్కులపై,బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్స్,గురించి ప్రజలకు అవగాహన కల్పించారు,మన మండల పరిధిలో ఏ ప్రాంతంలో అయిన బాల్యవివాహాలు జరుగుతున్నాయి,అని తెలిసిన వెంటనే,తప్పకుండా రెవెన్యూ, పంచాయతీ,పోలీస్ శాఖ, అంగన్వాడి,వాళ్లకు తప్పకుండా సమాచారం ఇవ్వవలసిందిగా, ప్రజలకు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో,మండల కన్వీనర్ బలరామిరెడ్డి,బీసీ సాధికార ఉప్పర జిల్లా అధ్యక్షుడు,సాగర రవిచంద్ర, సొసైటీ చైర్మన్,ఎర్రిస్వామి, నాయకులు,అనిల్,పురందర, తిప్పేస్వామి, వీఆర్వో,నరసింహమూర్తి, గ్రామ సర్వర్,ఎర్రిస్వామి, ప్రజలు,పాల్గొన్నారు,




# పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేయాలి

**● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





**కర్నూలు జులై 31:-** పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మే 30 వ తేది నుండి జూలై 30 వ తేది వరకు 870 దరఖాస్తులు రాగా 858 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు.మిగిలిన 12 దరఖాస్తులకు కూడా గడువు లోపు అనుమ తులను మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 10, కర్మాగారాల విభాగానికి సంబంధించి 1, భూగర్భ జల శాఖ కు సంబంధించి 1 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పిఎం విశ్వకర్మ కు సంబంధించి 1234 దరఖాస్తులు మంజూరు కాగా ఇందులో 989 యూనిట్లకు రుణాలు మంజూరు అయ్యాయని, మిగిలిన వాటికి కూడా రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డిఎం ను ఆదేశించారు.ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కు సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించిన విధంగానే ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వచ్చే సమావేశం నుండి దరఖాస్తులు పెండింగ్ ఉన్న బ్యాంకర్లు కూడా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డిఎం ను ఆదేశించారు.ఉత్పత్తి లోకి వచ్చిన కొత్త పరిశ్రమలు ప్రభుత్వానికి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు ఇస్తున్నారా, స్థానికులకు ఎంతమందికి ఇచ్చారు అని వెరిఫై చేసి వివరాలు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఐఐసి జెడ్ఎం, పరిశ్రమల శాఖ జిఎం లను ఆదేశించారు.అదే విధంగా ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో అనుమతులు మంజూరు చేసిన పరిశ్రమలు నిబంధనల ప్రకారం కాలుష్య నివారణ, సేఫ్టీ మెజర్స్, తదితర చర్యలు తీసుకుంటున్నారా లేదా అని పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ప్లాట్లు కేటాయించిన వారికి పరిశ్రమల ఏర్పాటులో ఆర్థిక సమస్యలు ఉన్నట్లయితే, వారికి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసి జడ్ఎం, డి ఐ సి జిఎం, ఎల్ డి ఎం లను ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు నీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ర్యాంప్ ప్రోగ్రామ్ (ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 4.0) 2024 - 29 గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, అలాగేపీకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా సచివాలయ సిబ్బంది వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**రూ 26,22 లక్షల రూపాయల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం**

పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 12 క్లెయిమ్ లకు రూ.26 లక్షల 22 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 12 క్లెయిమ్స్ కు రూ. 26,22,398/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు.కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీ లకు 10, ఎస్సీ లకు 2, మొత్తంగా 12 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో రైతుల జీవితాలను సుసంపన్నం చేయడమే టిడిపి ధ్యేయం




**పత్తికొండ, మద్దికేర జులై 31:-** సాగునీటితో రాయలసీమ రైతుల దశ మార్చాలన్నది, అలాగే రైతుల జీవితాలను సుసంపన్నం చేయడమే మా టిడిపి సిద్ధాంతం అని సీమ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామని టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పత్తికొండ, గుంతకల్ ఎమ్మెల్యేలు కే .ఈ. శ్యామ్ కుమార్, గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం కర్నూలు జిల్లా మద్దికేర మండలం ఎడవలి గ్రామం వద్ద హంద్రీనీవా నుండి రైతుల కోసం కాలువ విస్తీర్ణ పనుల్లో భాగంగా తూము ఏర్పాటు చేశారు. హంద్రీనీవా కాలువ నుండి టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పత్తికొండ, గుంతకల్ ఎమ్మెల్యే లు కే.ఈ.శ్యాం కుమార్ గుమ్మనూరు జయరాం కలిసి హంద్రీనీవా కాలువ తూమును ప్రారంభించి గంగమ్మకు పూజలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఎమ్మెల్యేలు కే.ఈ.శ్యాం కుమార్, గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాయలసీమ రైతుల దశ మార్చాలనేదే మా సిద్ధాంతం అని, ఇందులో భాగంగానే ఆనాడు ఎన్టీఆర్ హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ను తలపెట్టారని తెలిపారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి కరువు నేలకు నీరిచ్చామని, గత ప్రభుత్వ హయాంలో 5 ఏళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ పట్టాలెక్కాయని చెప్పారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను మూడు నెలల లోపు పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందన్నారు.అంతేగాక ఈ ప్రాజెక్టును నిర్దేశిత కాలానికి ఎట్టిపరిస్థితుల్లో పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు అన్నారు. ఇక కర్నూలు, అనంతపురం జిల్లాలోనీ పత్తికొండ, గుంతకల్ నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఇక్కడ తూము ఏర్పాటు చేయడంతో దాదాపు 50 వేల ఎకరాల వరకు సాగునీరు మరియు గుంతకల్ నియోజకవర్గంలోని వైటి చెరువు, పాత కొత్తచెరువు, గుత్తి చెరువుకు నీరు చేరుతుందన్నారు. సీమలో కీలకమైన హంద్రీనీవా ప్రాజెక్టుతో పాటు వేదావతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేస్తామని ఉన్నారు. రైతులకు సాగునీరు, డ్రిప్ సబ్సిడీలు ఇచ్చి రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చిన ఘనత చంద్రబాబు నాయుడు ది అన్నారు.

# ఆర్డీటి ఆసుపత్రుల సేవలు ఆదర్శం



**● బత్తలపల్లి, కళ్యాణ దుర్గం బేషుగ్గా ఆసుపత్రుల సేవలు ● అన్ని రకాల రోగాలకు వైద్య చికిత్సలు**



**ఉరవకొండ జులై 31:** జిల్లాలోని బత్తలపల్లి కళ్యాణ దుర్గం ఆర్డీటి ఆసుపత్రుల్లో సేవలు బేషుగ్గా ఉన్నాయి.అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు ఈ ఆసుపత్రిని చూసి ఎంతో నేర్చుకోవాల్సింది ఉంటుంది.రోజుకి వేలాది మందికి చికిత్స అందిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ వారికి అతి తక్కువ ఫీజుకే సేవలందించడం జరుగుతోంది. ఆసుపత్రి నిర్మాణం అద్భుతంగా ఉంది.గాలి వెలుతురు స్పష్టంగా ఉండేలా కట్టారు.. ఆస్పత్రి ఎంతో పరిశుభ్రంగా ఉంచడం గమనార్హం.ఆసుపత్రిలో అన్ని రకాల రోగాలకు వైద్యం లభిస్తోంది.క్యాన్సర్ లాంటి రోగాలకు సైతం ఇక్కడ చికిత్స అందిస్తున్నారు.. ఆస్పత్రి చుట్టూ వృక్షాలను పెంచారు.వైద్యులకు, నర్సులకు సిబ్బందికి ఆసుపత్రి ప్రాంగణంలోనే ఇల్లు కట్టించారు ఎల్లప్పుడూ సేవలు సిద్ధంగా ఉండేలా నిర్మించారు. స్పెయిన్ దేశానికి చెందిన విన్సెంట్ ఫెర్రర్ ఈ ఆస్పత్రుల నిర్మాణానికి ఆద్యుడు. విన్సెంట్ సేవాభావాలు గుర్తించి దాతలు విరాళాలతో ఆస్పత్రులు నిర్మించి తద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. సంపాదనలో దశమ భాగాన్ని దాతలు విరాళంగా ఇస్తుంటారు. ఆ విరాళాలను పోగుచేసి విద్యా వైద్యం తదితర సేవలను అందిస్తున్నారు. ఆస్పత్రిలో ప్రతిదీ పారదర్శకంగా ఉంటుంది. మందుల దగ్గరి నుండి బిల్లింగ్ వరకు అత్యంత పారదర్శకంగా ఉంటాయి. ఎస్సీ ఎస్టీ రోగులు ప్రవేశ సందర్భంగా రాయితీ కార్డులను ఆసుపత్రి సిబ్బంది మంజూరు చేస్తారు. ప్రాంగణంలో కురిసిన ప్రతి చినుకు కోసం ఇంకుడు గుంతలు తీసి వాటిలో నీళ్లు పోయేలా చేశారు.ప్రభుత్వం చెయ్యలేని పనిని ప్రభుత్వం, ప్రవేటు ఆసుపత్రులకు కనువుప్పు కలిగేలా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు అన్ని వర్గాల ప్రజల మెచ్చుకోలు అందుకుంటుంది. కళ్యాణదుర్గం తాలూకా కేంద్రంలో ఆర్డిటి వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏను రెన్యువల్ చేయకుండా పెద్ద అట్టుకట్ట వేసింది. తద్వారా విదేశీ విరాళాలు అందకుండా గుదిబండగా మారాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరి ఆధారంగా పేద ప్రజల సేవలకు దూరం కావలసి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం పునః సమీక్షించి సేవలు కొనసాగించే విధంగా రెన్యువల్ పునరుద్ధరించాలని లబ్ధిదారులు ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శుక్రవారం,
01 ఆగస్టు 2025



## ఓబులవారిపల్లి ఎంఈఓగా ఎస్ శివరామిరెడ్డి



**ఓబులవారిపల్లి జులై 31 :-** ఓబులవారిపల్లి మండలం గురువారం ఎస్ శివరామిరెడ్డి బాధ్యతలు చేపట్టారు గతంలో రాజంపేటలో ఎంఈఓ గా విధులు చేపడుతున్న శివరామిరెడ్డి బదిలీపై ఓబులవారిపల్లికి బదిలీ అయ్యారని సహస్ర ఉపాధ్యాయులు తెలిపారు ఆయనకు అదనపు ఎంఈఓ రామయ్య ఎంఆర్పి శంకరయ్య పలువురు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి శాలువాతో పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అన్ని విధాల అందరికీ అందే విధంగా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలన్నారు అంతేకాకుండా నేటి సమాజంలో ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండటంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావితరాలకు మంచి పౌరులుగా తీర్చిదిద్దా విధంగా చర్యలు తీసుకోవాలని విద్యను అందించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కోటి ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు

## హై స్కూల్ కాంపౌండ్ వాల్ పరిశీలించిన గ్రామపంచాయతీ ఈవో



**పత్తికొండ జులై 31:-** పత్తికొండ గర్ల్స్ హై స్కూల్ వద్ద ప్రహరీ గోడ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని ఈవో కి తెలపడంతో ప్రహరీ గోడను ఈవో పరిశీలించారు. గురువారం పత్తికొండ గర్ల్స్ హై స్కూల్ కాంపౌండ్ వాలు వద్ద ఉన్న సమస్యను ఈవో అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడ పిల్లల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని గ్రహించారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఆగస్టు నెలలో టీటీడీ తిరుమలలో విశేష పర్వదినాలు

### - ఆగస్టు 2న తరిగొండ వెంగమాంబ వర్ధంతి





**ఉరవకొండ జులై 31:-** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు నెలలో జరగనున్న విశేష పర్వదినాల వివరాలు తితిదిముఖ్య సమాచార అధికారి విడుదల చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 2న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి. నిర్వహిస్తారు.ఆగస్టు 4న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ. ఆగస్టు 5న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు ప్రారంభం ఆగస్టు 7న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు సమాప్తి. ఆగస్టు 8న శ్రీ ఆళవందారుల వర్ష తిరు నక్షత్రం ఆగస్టు 9న శ్రావణ పౌర్ణమి గరుడసేవ ఆగస్టు 10న శ్రీ మలయప్ప స్వామి వారు విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు. ఆగస్టు 16న గోకులాష్టమి ఆస్థానం.ఆగస్టు 17న తిరు మల శ్రీవారి సన్నిధిన శిక్యోత్సవం.ఆగస్టు 25న బలరామ జయి ంతి, వరాహ జయంతి. నిర్వహిస్తున్నట్లు టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేసిన ప్రకటన లో పేర్కొన్నారు.

## చెత్త పన్ను అక్రమాలపై విచారణ

● చెత్త పన్ను తిన్నవారిపై కఠిన చర్యలు తప్పవు

● టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి





**కడప జులై 31:-** చెత్త పన్ను పేరుతో లూటీ చేసింది వైసీపీ పెద్దలేకడప నగరపాలక సంస్థలో చెత్త పన్ను వసూలులో జరిగిన అక్రమాల నిగ్గు తేలుస్తామని, ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని, కఠిన చర్యలు తప్పవని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెత్త పన్ను వసూలు లో జరిగిన అక్రమాలపై జాయింట్ కలెక్టర్ తో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి మాట్లాడడం జరిగిందన్నారు. అక్రమార్కుల నిగ్గు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేక కూడా రాశారన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ స్పందించడం జరిగిందని, జేసీ ఆధ్వర్యంలో విచారణ కమిటీని నియమించి నిజాలు నీకు తెలుస్తామని చెప్పడం జరిగిందన్నారు. చెత్త పన్ను లో అక్రమాలకు పాల్పడిన వారందరూ శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. ఈ విచారణలో అధికారుల తో పాటు గత ప్రభుత్వ పెద్ద పాత్ర కూడా తేలుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను పేరుతో ప్రజలను లూటీ చేస్తే చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్ను రద్దుచేసి ప్రజలకు మేలు చేశారన్నారు. అవినీతికి, కక్కుర్తికి అలవాటు పడిన గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అధికారులకు సహకరించి చెత్త పన్ను మేసారన్నారు. 2022లో 65 శాతం ఉన్న చెత్త పన్ను వసూలు, 2020 మూడు నాటికి 30 శాతానికి పడిపోయిందన్నారు. దీనికి గత వైసిపి పెద్దలే బాధ్యులు కాదా! అని ప్రశ్నించారు. అధికారులను అవినీతికి వాడుకొని వారిని బలి చేయడం వైసిపి నాయకులకు మామూలేనన్నారు. క్రింది స్థాయి సిబ్బంది నుంచి ఐఏఎస్ అధికారుల వరకు అవినీతికి వాడుకొని వారిని బలి పశువులను చేశారన్నారు. ఏది ఏమైనా చెత్త పన్ను మేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి ,సూర్యనారాయణ రామా ,జిలాని, మన్సూర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీ-నీవా ప్రధాన కాలువ నుండి కొత్తగా ఏర్పాటైన తూము ప్రారంభోత్సం







**ఉరవకొండ జులై 31:-** చాయాపురం హంద్రీ నీవా 140 ఛానెల్ డిస్ట్రిబ్యూషన్ వద్ద శాశ్వత తూమును ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పయ్యావుల శ్రీనివాసులుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. చాయాపురం పెంచలపాడు, ఖాజీపురం, గడేకల్లు, గుమ్మనూరు ప్రాంతాల రైతుల సాగునీటి సమస్యలు తొలగుతాయన్నారు. కొత్తగా నిర్మించబడిన తూము దగ్గర రైతులు అందరు కలిసి పూజలు చేసి నారా చంద్రబాబు నాయుడు పయ్యావుల కేశవ్ రాష్ట్ర డిప్యూటీ సిఎం శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకంచేసి తదనంతరం నీటిని విడుదలచేశారు. ఈకార్యక్రమం వజ్రకరూరు విడపనకల్లు రెండు మండలాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మీ సేవలు చిరస్మరణీయం: డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు



**కడప జులై 31:-** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జులై నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది ని శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కడప డి.ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో అప్పటి కఠిన పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం సాధారణ విషయం కాదని, నిబద్ధత, అంకితభావంతో పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్.ఐ టైటస్, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్‌ను వేదిస్తున్న కుటుంబ సభ్యులు



**గాలివీడు జులై 31:-** దేశం కోసం పోరాడుతున్న ఆర్మీ జవాన్ మచ్చ విజయభాస్కర్ ను వేధింపులకు గురి చేస్తున్న సొంత కుటుంబికులు..(చిన్నాన) గాలివీడు మండలం ఎగువగొట్టివీడు గ్రామానికి చెందిన మచ్చ విజయభాస్కర్, తండ్రి వెంకటసుబ్బయ్య తండ్రి భాస్కర్ నుంచి సంక్రమించిన ఆస్తి 15 సంవత్సరాల క్రితం పూర్తి డాక్యుమెంట్స్ ఉన్నప్పటికీ తన సొంత చిన్నాయన ఆస్తి పై కన్నేసి మా పై వేధింపులకు గురి చేస్తున్నాడని, తన తండ్రికి ఆరోగ్యం సరిగా లేదని తను లేని టైంలో తన కుటుంబంపైన దౌర్జన్యం చేస్తున్నాడని చెప్పి మండలంలోని స్థానిక గాలివీడు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన పక్షాన, ఆ పోలీస్ స్టేషన్లో ఉండే పోలీస్ అధికారులు తన చిన్నాయన మచ్చ వెంకటేశ్వర్లు నీ పిలిపించి మందలించడం జరిగిందని .అంతటితో ఆగకుండా టి. ఈశ్వర్ అనే లాయర్ ని పెట్టుకొని మాపై అనేక అక్రమ కేసులు బనాయించడం జరిగిందని నేను సరిగ్గా విధులు నిర్వహించలేకపోతున్నానని జవాన్ విజయ భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై తప్పుడు కేసులు పెట్టడం పై తన తల్లిదండ్రులు మనోవేదనకు గురికావడం జరిగిందని, ఈ మీడియా వేదికగా మంత్రి నారా లోకేష్ నీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని నాకు న్యాయం చేయాలని జవాన్ విజయ భాస్కర్ వేడుకోవడం జరిగింది

## ఆర్టీసీ బస్టాండలో కనీస వసతుల కల్పనలో అధికారులు విఫలం





**దేవనకొండ జులై 31:-** దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి చూపుతున్నారు అని,ఇది సరికాదని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బి. రవికుమార్, ఎం. రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్ లు ఆరోపించారు. గురువారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) బృందం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల సౌకర్యార్థం కనీసం త్రాగడానికి మంచి నీళ్ల ఏర్పాటు చేయడం లేదన్నారు. అత్యవసర పరిస్థితులలో మలమూత్ర విసర్జనాల కోసం వెళ్తే తాళం వేసి ఉండడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 44 గ్రామాలకు కేంద్రమైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన చెందారు. బస్టాండ్ పరిసరాల్లో ఉన్న షాపులు, బంకులు నుండి అనేక మార్గాల్లో ఆదాయ వనరులు ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి ఏమాత్రం నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ బస్టాండ్ నందు మహిళలు గర్భిణీ స్త్రీలు వయా వృద్ధులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, లెట్రిన్, బాత్రూం సౌకర్యాలు కల్పించాలని, బస్టాండు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మహబూబ్ బాషా, మారుతి, రఘు, రాజీవ్, మురళి, చంద్రశేఖర్, బాలాజీ, సుంకన్న పాల్గొన్నారు.

## పంట భీమా డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలి



**ఉరవకొండ జులై 31:-** రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో తొండపాడులో నిర్వహించిన సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల కోసం ఏటా ఇన్సూరెన్స్ ప్రభుత్వమే ప్రతి పంటకు ప్రతి ఎకరాకు ముందుగానే చెల్లించేది పంట నష్టపరిహారం కూడా వెంటనే వచ్చేది కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కట్టాలి గత వారం రోజులుగా సర్వర్లు పనిచేయక రైతులు తీవ్ర అవస్థ పడుతున్నారు.కనుక ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇన్సూరెన్స్ కట్టే గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అన్నదాత సుఖీభవ కూడా ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు.రాయలసీమ లో ఇప్పటికీ సరైన వర్షాలులేక పంటలే వెయ్యలేదు కనుక ప్రభుత్వం ఎకరాలు పెట్టుబడి కింద పదివేలు ఇచ్చినందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి సుబ్బు ఆచారి జ్ఞానేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు రాజ గోపాల్ వెంకటస్వామి హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి చౌర్యంపై నిఘా ఏది?!

● యధేచ్ఛగా జిబిసి కాలువ జలచౌర్యం ● పట్టించుకోని అధికార గణం

● చివరి భూములకు నీరందంక రైతుల అవస్థలు. ● సొమ్మొకరిది సోకొకరిదా?!



**ఉరవకొండ జూలై 31:-** కొందరు రైతులు జి బి సి కాలువసాగు నీటి చౌర్యానికి పాల్పడుతున్నారు. భూశిస్తులు చెల్లించిన రైతులు కొందరైతే, మరికొందరు ఎలాంటి శిస్తులు ఏకంగా జలచౌర్యానికి పాల్పడుతున్నారు. జి బి సి అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరి ఆయకట్టు భూములకు మీరందకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండల పరిధిలోని రాయంపల్లి వద్ద కాల్వల పై జలచౌర్యం జరుగుతోంది. కాలువలపై మోటార్లు బిగించుకొని వందలాది ఎకరాలకు నీటిని పంపింగ్ చేసుకుంటున్నారు కాల్వల నేటి చౌర్యం పై నిఘా పెట్టాల్సిన అధికారులు సిబ్బంది నిద్రమత్తులో తోగుతున్నారు. తద్వారా చివరి ఆయకట్టు భూ లబ్ధిదారులు ఇబ్బందులు పట్టించుకునే నాథుడే కరువయ్యారు. హెచ్ ఎల్ సి,జి బి సి ఉన్నతాధికారులు నీటి చౌర్యంపై నిఘా ఉంచి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

### - ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఇన్చార్జి మంత్రి, ప్రభుత్వ విప్ మరియు కలెక్టర్,ఎస్పీ



**జమ్మలమడుగు జూలై 31:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు పర్యటనలో భాగంగా నేడు వై ఎస్ ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు మండలంలో పర్యటనకు సంబంధించి పగడ్బందీ ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత,ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసనసభ్యులు చిదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, కమలా పురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు జమ్మల మడుగు మండలం గూడెం చెరువులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పథకం లో భాగంగా ఆగస్టు 01 తేదీన లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేయనున్నారు.ఈ నేపథ్యంలో వివిధ రకాల కేటగిరీల వారీగా వై ఎస్ ఆర్ కడప జిల్లా జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 1తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ స్కీమ్ పంపిణీ లో మొత్తం 259131 మంది లబ్ధి దారులకు రూ.112.31 కోట్లు పంపిణీ జరగనున్నది

శుక్రవారం, 01 ఆగస్టు 2025

తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



# సాంఘిక సంక్షేమ హాస్టల్లలోని సమస్యలను పరిష్కరించాలి

## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి దత్త సాయి గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి

**వల్లూరు జులై 31:–** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి వారికి మెరుగైన వసతులు కల్పించాలని, అక్కడ ఉన్నటువంటి పరిస్థితుల పై సంబంధిత అధికారులు హాస్టలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దత్త సాయి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డిలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో బాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే కమలాపురం నియోజకవర్గం లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్లను సందర్శించడం జరిగిందని వారు అన్నారు. అందులో భాగంగా బుధవారం రాత్రి వల్లూరులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించి అక్కడ విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు హాస్టల్ విద్యార్థుల సమస్యల గురించి మాట్లాడుతూ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో టాయిలెట్ల శుభ్రత లోపించిందని అక్కడ ఉన్న టాయిలెట్లు సక్రమంగా శుభ్రపరచక పోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నదని, అదేవిధంగా వాటర్ ట్యాంకు దానికి సంబంధించిన పైపులైన్లు కుళాయిలు కూడా సక్రమంగా లేవని దీంతో విద్యార్థుల ఇక్కట్లు అంతా ఇంత కాదని దీనిపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక్కడ సమస్యలు ఎక్కువగా తిష్ట వేశాయని ఉన్నాయని వారు తెలియజేశారు, హాస్టల్ భవనానికి సంబంధించి కిటికీలకు మెస్సులు లేకపోవడంతో దోమల బెడద ఎక్కువైందని దీని ద్వారా విద్యార్థులకు విష జ్వరాలు ప్రభల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా హాస్టల్కు సంబంధించిన మెయిన్ బోర్డు, మెను కు సంబంధించిన బోర్డులు కూడా లేకుండా పోయాయని ఇక్కడ సిబ్బంది ఇలాంటి సమస్యలపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. అదే విధంగా హాస్టల్ కు సంబంధించిన



ప్రహరి గోడ కూలిపోవడం జరిగిందని రాత్రిపూట ఏవైనా విషపురుగులు హాస్టల్లోనికి పరిస్థితి ఏంటని వారు సంబంధిత అధికారులను ప్రశ్నించారు .ప్రభుత్వం విద్యార్థులకు నాసిరకమైన బ్యాగులు ఇవ్వడం వలన ఇప్పటికే ఆ బ్యాగులు చిరిగిపోవడం జరిగిందని పాఠశాలలు తెరిచి రెండు నెలలు గడవకముందే బ్యాగులు చిరిగిపోవడం ఏంటని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని వారు ప్రభుత్వ విధానాలను తప్పు పట్టారు. హాస్టల్ వసతి గృహాలలో ఎక్కువగా పేద విద్యార్థులే ఉంటారని అక్కడ ఆ విద్యార్థులకు బోధనతోపాటు మెరుగైనటువంటి వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అలాంటిది ప్రభుత్వ హాస్టల్లో కొరవడిన సమస్యలపై ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రభుత్వ తీరుపై వారు మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చామని గొప్పలు చెప్పుకోవడం కాదు, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూస్తే అర్థమవుతుందని వారు విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు.

ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే హాస్టల్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తే అక్కడ ఉన్న విద్యార్థుల బాధలు వారి సమస్యలు అర్థమవుతాయని వారన్నారు సరే సరే. హాస్టల్ల లోని విద్యార్థులు అరకొర సదుపాయాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అక్కడి విద్యార్థులు వాపోడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా అక్కడి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకుని సమగ్రంగా ఆ సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని వారు తెలియజేశారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారికి మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో విద్యా వ్యవస్థను మరింత పట్టిష్టం చేయడం జరుగుతుందని చెబుతున్నదని అయితే అది సక్రమంగా కార్యరూపం దాల్చడం లేదని మాటలకే పరిమితం అయినదే తప్ప, విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని ఆయన ప్రభుత్వ తీరును తప్పు పట్టారు.ఇక్కడే కాదు ప్రతి చోట ప్రభుత్వ హాస్టల్లలో ఉండే సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్న వారు భయందోలనకు గురవుతున్నారని వారు తెలిపారు. తర్వాత తమను ఏమైనా అంటారని వారు భయపడుతున్నారని ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వారు తెలిపారు. అధికారులు హాస్టలను తనిఖీ చేసి అక్కడ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని వారు సంబంధిత అధికారులను కోరుతున్నామని తెలిపారు. హాస్టళ్లకు సంబంధించిన విషయాలను విద్యార్థి విభాగ నాయకులకు చెబితే వారిని అక్కడ సిబ్బంది ఏ విధంగానైనా ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని ఈ విషయాలు విద్యార్థులు క్షుణ్ణంగా తమకు తెలియజేశారని వారు అన్నారు. అధికారులు సమస్యలపైనే కాకుండా, విద్యార్థులతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నప్పుడు వారి సమస్యలు చెప్పడం జరుగుతుందని అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన విద్యను అందించే దిశగా కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి విద్యార్థి విభాగం అధ్యక్షులు చాంద్ భాషా, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ఆగస్టు 2 నుంచి వెంగమాంబ వర్ధంతి వేడుకలు

- 1817న సజీవ సమాధి
- ప్రతి రాత్రి శ్రీవారికి ముత్యాల హారతి కైంకర్యం వెంగమాంబ చలువే
- శ్రీవారిని భర్తగా భావించిన వెంగమాంబ.

**ఉరవకొండ జులై 31:–** తరిగొండ వెంగమాంబ వర్ధంతి వేడుకలను ఆగస్టు 2 నుంచి నిర్వహిస్తున్నారు. ఆమె ఒక గొప్ప రచయిత్రి. 1817 వ సంవత్సరంలో ఆమె సజీవ సమాధి అయ్యారు. ప్రతి రాత్రికి శ్రీవారికి ముత్యాల హారతి ఇచ్చేకైంకర్యం ఆమె చలువే. టీటీడీ ఆమె వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది.తరిగొండ వెంగమాంబ, 18వ శతాబ్దానికి చెందిన గొప్ప తెలుగు కవయిత్రి, శ్రీ వేంకటేశ్వరస్వామికి పరమ భక్తురాలు. ఆమె జీవితం, రచనలు, తిరుమలతో ఆమెకున్న అనుబంధం ఎంతో గొప్పది. జీవిత విశేషాలు: లి జననం: 1730లో చిత్తూరు జిల్లాలోని గుర్రంకొండ మండలంలో ఉన్న తరిగొండ గ్రామంలో కానాల కృష్ణయ్య, మంగమాంబ దంపతులకు జన్మించారు. ఆమె పేరు మీదనే ఆమెను తరిగొండ వెంగమాంబ అని పిలుస్తారు. బాల్యం, వివాహం: చిన్నతనం నుంచే వెంగమాంబ ఆధ్యాత్మిక చింతనలో ఉండేది. ఆమెకు చిన్న వయసులోనే ఇంజేటి వెంకటాచలపతితో వివాహం జరిగింది. అయితే, ఆమె భర్తను కాకుండా శ్రీ వేంకటేశ్వరస్వామినే తన భర్తగా భావించేది. ఈ కారణంగా ఆమెకు వైధవ్యం వచ్చినా, ఆమె వివాహితగానే జీవించింది. గురువు: మదనపల్లికి చెందిన సుబ్రహ్మణ్యశాస్త్రి వద్ద ఆమె ఆధ్యాత్మిక విద్య, యోగాభ్యాసం నేర్చుకున్నారు. వేధింపులు:, తిరుమల ప్రయాణం: తన భక్తి వల్ల, వితంతువుగా ఉండి కూడా వివాహితలా ఉండటం వల్ల స్థానికుల నుంచి ఎన్నో వేధింపులు ఎదుర్కొన్నారు. ఈ వేధింపులను తట్టుకోలేక ఆమె తన స్వగ్రామం తరిగొండను వదిలి తిరుమలకు వెళ్లారు.తిరుమలలో జీవితం: తిరుమలలో ఆమె భక్తి ప్రపత్తులకు మెచ్చి దేవస్థానం అధికారులు ఆమెకు పవిత్రమైన ఏకాంత సేవలో





పాల్గొనే అవకాశం కల్పించారు. ప్రతి రాత్రి శ్రీవారికి ముత్యాల హారతి ఇచ్చే కైంకర్యం ఆమెకు దక్కింది. ఈ సంప్రదాయం ఇప్పటికీ తిరుమల ఆలయంలో కొనసాగుతోంది. ఆమె తన జీవితాంతం శ్రీవారి సేవలో గడిపి, 1817లో సజీవ సమాధి అయ్యారు. ఆమె సమాధి నేటికీ తిరుమలలో ఉంది.ప్రముఖ రచనలు:వెంగమాంబ అనేక పద్య కావ్యాలు, ద్విపద కావ్యాలు, యక్షగానాలు, శతకాలు రచించారు. ఆమె రచనలలో ముఖ్యమైనవి: పద్య కావ్యాలు: శ్రీ వేంకటాచల మహాత్మ్యం, అష్టాంగ యోగసారం.ద్విపద కావ్యాలు: ద్విపద భాగవతం, వాసిష్ఠ రామాయణం, రాజయోగామృత సారం. యక్షగానాలు: బాలకృష్ణ నాటకం, విష్ణు పారిజాతం, శివలీలా విలాసం. శతకాలు: తరిగొండ నృసింహ శతకం. కీర్తనలు: అనేక తత్వ కీర్తనలు, సంకీర్తనలు కూడా రచించారు.ఆమె రచనలు :తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో 'తరిగొండ వెంగమాంబ వ్మాయ ప్రాజెక్టు' ద్వారా ప్రచురితమయ్యాయి.

# గవిమఠం ఆస్తులు ఎక్కడున్నా కాపాడటమే లక్ష్యం

- ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి

**ఉరవకొండ జులై 31:** గవి మఠానికి చెందిన ఆస్తులు ఎక్కడున్నా కాపాడటమే తన లక్ష్యమని ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి అన్నారు. స్థానిక గవి మఠంలో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి మాట్లాడుతూ గరీమటానిక్ చెందిన ఆస్తుల పరిరక్షణ కోసం అప్పటి ఎండోమెంట్ కమిషనర్ ఉత్తరాధికారికి బాధ్యతలు అప్పగించారన్నారు ఎందుకు నెలకు 12000 చొప్పున గౌరవ వేతనం ప్రకటించారు. తన గురుతర బాధ్యతగా భావించి 2018 నుంచి ఇప్పటిదాకా ఆస్తులను పరిరక్షించినట్లు డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి తెలిపారు కర్ణాటక రాష్ట్రం లోని చిత్రదుర్గ్ జిల్లా కృష్ణా రాజపురం లో ఉన్న (సర్వ్ నెంబర్ 39) 10 ఎకరాల వ్యవసాయ భూమిని గవిమఠం శాఖ కు సంబంధించిన జాగీ రు బుడ్డనహల్లి అర్చకులకు ధూపధిప నైవేద్యానికి ఇచ్చిన భూమిని 2003 వ సంవత్సరం లో అక్కడి రెవెన్యూ కార్యాలయంలో అక్రమంగా తమ పేరు మీదకు మార్చుకున్నట్లు తెలిసింది. వెంటనే అక్కడి రెవెన్యూ, ఉన్నతాధికారుల దృష్టికి సాక్షాధారాలతో సహా ఈ ఆస్తి ఉరవకొండ గవిమఠం సంస్థానముకు చెందినదిగా నిరూపించిన్నట్లు తెలిపారు..అర్చకులు కేవలం అనుభవదారులే గాని పేరు మార్చుకోవడం,విక్రయించడానికి గాని వీలు లేదని అధికారులు స్పష్టం చేస్తూ 2025 వ సంవత్సరం (15.07.2025) అర్చకుల పేరు మీద ఉన్న రికార్డులను రద్దు పరుస్తూ అదే స్థానంలో ఉరవకొండ గవిమఠం పేరును మార్చినట్లు చెప్పారు.కర్ణాటక రాష్ట్రంలోని దాదాపు కోటి రూపాయల విలువైన గవిమఠం సంస్థాన భూమిని అక్రమార్కుల చెర నుండి కాపాడిన ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి కృషి కి నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం హర్షం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే: ఇంట గెలిచి రచ్చ గెలవాలని భక్తుల ఆందోళన వ్యక్తం చేశారు దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న కసాపురం ఈవో మల్లికార్జున 22 ఎకరాల భూమిని చే ళ్ళగురికి లో తన పేరి ట తన కుటుంబ సభ్యుల పేరిట అధికార దుర్వినియోగానికి పాల్పడి అడ్డగోలుగా మార్పులు చేయించి రిజిస్ట్రేషన్ చేయించుకొని సొంత భూమి లాగా తన కుటుంబ సభ్యుల పేరిట మార్చుకున్నారు. అయితే ఆ భూ విషయంలో రద్దు కోసం ఉత్తరాధికారి చేసిన ప్రయత్నాలేవీ లేవని భక్తులు ఆరోపించారు. కాగా గయ్మట సంస్థాన ఆవరణంలో ఉన్న ఎడిషన్ పాఠశాలను ఏజెంట్ రాజన్న అక్రమంగా అమ్ముకున్నారు. దీనిని తిరిగి ఇద్దరు వ్యక్తులు లక్షలాది రూపాయలకు తిరిగి గుడ్ విల్ కు అమ్ముకున్నారు. ఈ విషయాన్ని గోవిమత ఆస్తుల పరిరక్షకుడైన ఉత్తరాధికారి చేపట్టినచర్యలు నామ మాత్రమే. కోట్లాది రూపాయలు విలువచేసే గవి మట భూముల, స్థల అక్రమాలపై చర్యలు తీసుకుంటే భక్తులు ప్రజలు హర్షిస్తారు. వీటి పైన ఉత్తరాధికారి ప్రత్యేక దృష్టి సారించాలని భక్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాటిల్ నాగన్న గౌడ్,కార్యదర్శి పాటిల్ నిరంజన్ గౌడ్,రాకెట్ల మఠం వీరేశ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# 100 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి జులై 31:–** అన్నమయ్య జిల్లాలో ఆగస్టు ఒకటో తారీఖున 100% ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, పింఛను పంపిణీ చేసేవారు లబ్ధిదారులతో గౌరవంగా మెలగాలని, ఒకటో తారీకు ఉదయం 7 గంటల నుంచి పంపిణీ జరగాలని, పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చామకూరి అధికారు లను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరే ట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి డి డిఆర్డిఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు, ఎల్డీఎం, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆగస్టు 1న జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జులై 31వ తారీ కు సాయంత్రం కల్లా నగదు మొత్తాన్ని బ్యాం కుల నుంచి విత్ డ్రా చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీకి అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నా పంపిణీ చేయాలని ఆదేశించారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

- అధ్యక్షులు లయన్ పి. శ్యామ్



**రాయచోటి జులై 31:–** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పసుపులేటి రాజా మొదటి వర్ధంతి సందర్భంగా అతని తల్లి పసుపులేటి నాగమ్మ ఆర్థిక సహాయంతో రామాపురం మండలంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ తెలిపారు.అనంతరం దాత పసుపులేటి నాగమ్మ మాట్లాడుతూ నా కుమారుడు పసుపులేటి రాజా మొదటి వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి వాణి,కుమారులు పసుపులేటి శ్రీ వర్ధన్,సుశాంత్ మరియు ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు టీడీపీ సిద్ధంగా ఉంది: బిటెక్ రవి

**పులివెందుల జులై 31:–** పులివెందుల మండలంలోని జరగనున్న జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ పోటీ చేయడానికి అధిష్టానం ఆదేశిస్తే సిద్ధంగా ఉంటామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు గురువారం ఉదయం కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ మరియు పొలిటికల్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగా రెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల జరగబోవు జడ్పిటిసి ఎన్నికలకు పార్టీ ఆదేశిస్తే తన కుటుంబం నుంచి తన భార్య గాని తన సోదరుడు గానీ ఎన్నికలలో నిలబడేందుకు సిద్ధంగా ఉన్నామని బీటెక్ రవి పేర్కొన్నారు అధిష్టానం ఏది ఆదేశిస్తే వాటిని తూచా తప్పకుండా పాటించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటావని బీటెక్ రవి పేర్కొన్నారు ఈ విషయాలను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఇన్చార్జితో సంబంధిత నాయకులతో చర్చించి తదుపరి నిర్ణయం ప్రకటిస్తామన్నారు



# బాబు "స్మార్ట్" దోపిడీ "మీటర్లు"

## ●నిర్బంధం కాదు అనుమతి అవసరం
## ●కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



**కడప టౌన్ జులై 31:-** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ సారధి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరెంటు చార్జీలు పెంచబోమని ఒకవైపు ప్రకటన చేస్తూ, మరోవైపు నిర్బంధంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తూ పరోక్షంగా ప్రజలను దోపిడీకి గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు స్మార్ట్ కానీ, దోపిడీ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మేర స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా యూనిట్ ధర రెండు రూపాయల పది పైసల నుంచి ఏడు రూపాయల వరకు పెరగనున్నట్లు విమర్శించారు. ఈ ఆర్థిక భారం ప్రజల నెత్తిన వేయడం దారుణమన్నారు. గత వైసిపి ప్రభుత్వం కరెంటు చార్జీల రూపంలో 32 వేల కోట్ల రూపాయలు అదనంగా ముక్కు పిండి వసూలు చేసిందని ఆరోపించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం 72 వేల కోట్ల రూపాయలు ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంయుక్తంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా తన స్నేహితుడు అదానీ గ్రూపు నకు ఈ స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు అప్పగించారన్నారు. అందువల్ల అదాని కంపెనీకి 3 లక్షల కోట్ల రూపాయలు లాభాలను అర్జించే దిశగా దేశవ్యాప్తంగా చర్యలు చేపట్టడం శోచనీయమన్నారు. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నెత్తిన స్మార్ట్ మీటర్ల రూపంలో లక్షల కోట్లు, వేల కోట్లు దోపిడీకి ప్రణాళిక రచించి అమలు చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికే కడప నగరంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బలవంతంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమ ని ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిబంధనలలో వినియోగదారులు కోరితే తప్ప ఆ మీటర్లను ఏర్పాటు చేయకూడద న్న నిబంధన ఉందన్నారు. అయితే ట్రాన్స్ కో , జెన్ కో సంస్థలు ఆదానీ గ్రూపు సంస్థతో లాలూచీపడి, ప్రభుత్వ పెద్దల ప్రమేయంతో నిర్బంధంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ఏడు రూపాయలు ఒక యూనిట్ ధర ప్రజలు చెల్లాన్ చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ దోపిడీకి ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఈ నిలువు దోపిడీ నీ అరికడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహావతార్ నరసింహ సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించాలి



**ప్రొద్దుటూరు జులై 31:-** మహావతార్ నరసిం హ సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించాలని ఇస్కాన్ బృందం తెలిపారు. గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఇస్కాన్ కేంద్రం నుండి ఇస్కాన్ భక్తుడు నిర్మించిన మహావతార్ నరసిం హ సినిమాకు దాదాపు 400 మంది ఇస్కాన్ బృందం నగరసం కీర్తణగా తరలివెళ్ళారు. భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తూ మైదుకూరు రోడ్డు లోని ఆరవేటి థియేటర్ కు వెళ్లి సినిమాను వీక్షించారు. పురాణ గాథ కలిగిన ఈ సినిమాను ప్రతి ఒక్కరూ కుటుంబంతో వీక్షించి, నేటి తరానికి మన గాథను తెలిపాలని వివరించారు. నైతికవిలువలు, భక్తిని భావితరాలకు అందించే ఉ ద్దేశంతోతీసినఈ సినిమా భావితరాలకు ప్రయోజనకరమన్నారు.

## వంశపార్య పర్యవ వస్తున్న ఆస్తులను ఇవ్వకుండా మోసం చేస్తున్నారు

### - బాధితుడు మీసాల మనోహర్ ఆవేదన

**కడప జూలై 31:-** నగరంలోని పాతగడప మామిడి వీధిలో తమ పూర్వీకుల ఇంటి స్థలంలో తనకు తెలియకుండా నా అన్న, ఆయన కుమారులు ఇల్లు కట్టుకుని అనుభవిస్తూ ఉన్నారని, తనకు రావాల్సిన ఆస్తిని ఇవ్వకుండా మోసం చేశారని బాధితుడు మీసాల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ఆస్తులను తనకు దక్కకుండా అక్రమంగా మాయన్న, ఆయన కుమారులు దోచుకున్నారని చెప్పారు. పొలములో కూడా భాగం ఇవ్వకుండా ఆన్లైన్ చేర్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని వేడుకున్నారు.


## హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలి



**పులివెందుల జులై 31:-** పులివెందుల లో జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ తన సిబ్బందితో వెళ్లి ఈ. కొత్తపల్లి .ఎర్రపల్లి పల్లి నల్లపురెడ్డి పల్లి గ్రామంలో ప్రజలతో మమేకమై రాబోవు జడ్పిటిసి ఎలక్షన్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. అలాగే నాటుసారా. బెల్టు షాపులు మరియు మట్కా జూదము వంటి అసంగిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా ఉండాలని ఇందుకు ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండరాదని సభలు సమావేశాలు జరపరాదని తెలియజేసినారు

## జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష సమావేశం

**కడప రూరల్ జులై 31:-** ఒంటిమిట్టలో జాతీ య రహదారుల అభివృద్ధి పనులపై ఎన్ హెచ్ ఎ ఐ తిరుపతి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశంతోతో సమీక్ష సమావేశం నిర్వహి ంచిన రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపా యాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిజాతీయ రహదా రుల అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయా లని ఎన్ హెచ్ అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం



## 3న జిల్లాకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు రాక



**రాయచోటి జులై 31:-** ఆగస్టు నెల 3 వ తేదీ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏ వి నాగేశ్వరావు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కి వస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రామాంజులు తెలిపారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా లో దాదాపు 4 లక్షల పై చిలుకు కార్మికులున్నారని వీరు నిత్యం ఎదుర్కొంటున్న సమస్య ల మీద చర్చించడానికి మరియు సీఐటీయూ విస్తరణకు, బలోపేతానికి జిల్లా సీఐటీయూ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎలా ఎదుర్కోవాలి , ఐక్య పోరాటాలు ప్రతిఘటన, భవిష్యత్ కర్తవ్యాల ను డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నం లో జరుగుతున్న సీఐటీయూ జాతీయ మహాసభలలో చర్చించాల్సిన అంశాలను ఏవి నాగేశ్వరావు గారు వివరిస్తారని కనుక జిల్లా లోని సమగ్ర శిక్ష ఉద్యోగులు,ఏపీఎండీసీ ఉద్యోగులు, ఆప్కాస్ ఉద్యోగులు, 104,108, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, విద్యుత్ అంగన్వాడీ ఆశా మధ్యాహ్నం భోజనం సంఘమిత్ర లు, గ్రామ పంచాయతీ, గ్రామ సేవకులు మున్సిపల్ వర్కర్స్, బీడీ, ఆటో, హమాలీ, బిల్డింగ్,ఇన్సూరెన్స్, పోస్టల్ బి యస్ యన్ యల్, ప్రవేట్ స్కూల్ టీచర్స్, ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. వి రమణ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిస్కమ్ ప్రెసిడెంట్ కె సుబ్రహ్మణ్యం రాజు యల్ ఐ సి సంఘం ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి కాయల. విశ్వనాధ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## బలహీన వర్గాల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం: నందమూరి రామకృష్ణ



**బొమ్మనహాళ్ జూలై 31:-**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా,తెలుగుదేశం పార్టీని దివంగత మహానాయకుడు ఎన్టీఆర్ స్థాపించారని,ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ అన్నారు, గురువారం బొమ్మనహల్ మండల కేంద్రంలోని వారి బందువు ప్రసాద్ గృహప్రవేశంకు వచ్చిన సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడారు,టీడీపీ పోలీటబ్యూరో సభ్యులు బీటీ జనార్దన్, అనంతరపురం మాజీ ఎంఎల్ఏ ప్రభాకర్ఎచౌదరి,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ ఉన్నారు.ముందుగా కాలవ భరత్ రామకృష్ణను శాలవతో సన్మానించి ఘనంగా స్వాగతించారు.ఈ సందర్భాంగ రామకృష్ణ మాట్లాడుతూ తెలుగువాడి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కీర్తించారు.తెలుగువాడి సత్తాను చాటిచెప్పడానికి పార్టీని స్థాపించారని తెలిపారు.గతంలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం మరో 15 ఎళ్లు అధికారంలో కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున, నాయకులు,తిమ్మరాజు,మాజీ జడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున, పయ్యావుల అనిల్,పయ్యావుల నాగరాజు,మల్లన్న,పోటో కుమార్, రవిచంద్ర,దివాకర్,రమేశ్ మరియు తెలుగుదేశం పార్టీ,అభిమాన నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు,

## ఉన్నత అధికారుల మనలను పొందేలా సేవలందించిన వారికి కృతజ్ఞతలు

### ●అన్నపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి



**కడప జులై 31:-** జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిగా ఉన్నతాధికారులు మన్ననలు పొందేలా సేవలు అందించేందుకు తమవంతుగా సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నానని అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా కడపలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలపాటు పట్టుపరిశ్రమశాఖలో సేవలు అందించానని తెలిపారు. తన ఉద్యోగ జీవితంలో రైతులకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. పట్టు పరిశ్రమకు సంబంధించి ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తూ పట్టు సాగు చేపట్టిన వారిని ప్రోత్సహించడం ఉద్యోగ జీవితంలో సంతృప్తి ఇచ్చిందన్నారు. జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిగా తాను అన్ని విధాల తోడ్పాటు అందించిన కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టు రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు మాట్లాడుతూ శ్రీనివాసులురెడ్డి శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఐష్టశ్వర్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమశాఖ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపిని నమ్మాలా? టిడిపిని నమ్మాలా..?

### ●రాయలసీమ హైకోర్టు బెంచ్పై అయోమయ పరిస్థితి



**ఉరవకొండ జూలై 31:** సీమప్రాంత ప్రజలకు హామీలు ఇచ్చినా ఇస్తున్న టిడిపి బిజెపి నాయకులను నమ్మలేని అయోమయ స్థితిలో ప్రజలు ఉన్నట్లు సీనియర్ అడ్వకేట్ జీవి కృష్ణమూర్తి పేర్కొన్నారు.రాయలసీమ ప్రాంత ప్రజలు ఇంకా అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచ్ ఏర్పాటు అంశంపై పాలకులు ప్రకటనలు చేస్తుండగా, ప్రాంత ప్రజల్లో గందరగోళం నెలకొంది.ఇటీవల కర్నూలులో జరిగిన పర్యటనలో, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి. మాధవ్ మాట్లాడుతూ, 1937 శ్రీబాగ్ ఒప్పందాన్ని అనుసరించి, హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అదే సమయంలో, సీఎం నారా చంద్రబాబు నాయుడు కూడా అదే హామీ ఇవ్వడంతో, ప్రజలు నిజంగా ఎవరి మాట నమ్మాలని సందిగ్ధంలో పడుతున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హామీ నమ్మాలా? లేక రాష్ట్ర ప్రభుత్వంగా ఉన్న చంద్రబాబు నాయుడు మాట నమ్మాలా? అని రాయలసీమ ప్రజలు కుదుపున పడుతున్నారు. గతంలో లాయర్లు, ఉద్యమకారులు హైకోర్టు పూర్తిగా కర్నూలుకు తేవాలని ఉద్యమించగా, రాజకీయ కారణాలతో 'హైకోర్టు బెంచ్' సుపరిపాలనకు సరిపోతుందని కుదించుకున్నట్టు జి.వి. కృష్ణమూర్తి, కర్నూలు అడ్వకేట్ వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాయలసీమ ప్రజలు ఇంక మేలుకొని రాజకీయాలతో సంబంధం లేకుండా అందరూ కలిసికట్టుగా పోరాడితే తప్ప, ఈ ప్రాంతానికి న్యాయమైన హక్కులు రవాణా కావు," అన్నారు.హైకోర్టు బెంచ్ ఏర్పడితే, కర్నూలుకు అభివృద్ధి, భూముల ధర పెరగడం వంటి ప్రయోజనాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. రాయలసీమ ప్రజలు ఇక మిగిలిన ఆశలు విడిచి, అభివృద్ధి సాధించేందుకు న్యాయం కోరుతూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ



పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసు కుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అను బంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబు తున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపె నీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మాను కోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగు తున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు-వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

**● పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి ● పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య**



**వాషింగ్టన్,జూలై31:** భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

## పుస్తకం లాంటిదే మన జీవితం ! (ఆధ్యాత్మిక చింతన)



**తిరుమల,జూలై31:** కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జితో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

**● ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ**

**న్యూఢిల్లీ,జూలై31:** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం




ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# కేకేఆర్ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్



ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు. అందుకే కేకేఆర్ అతని కోసం ఇంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 వేలానికి ముందు కేకేఆర్ ఒక పెద్ద తప్పు చేసింది. టీమ్‌కు మూడో ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దీని పర్యవసానంగా, అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా మారాడు. అయ్యర్ వెళ్లిపోవడంతో కేకేఆర్‌కు పెద్ద నష్టం వాటిల్లింది. మొదట కెప్టెన్ మారాడు, ఆ తర్వాత టీమ్ ఆడే విధానం కూడా మారిపోయింది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 5 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగలిగింది.ఇప్పుడు ఐపీఎల్ 2026కు ముందు, కేకేఆర్ తమ హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌ను కూడా తొలగించింది. ఒకప్పుడు ఈ జట్టు బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసిన భరత్ అరుణ్ కూడా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారారు. ప్రస్తుతం కేకేఆర్ ఎలాగైనా కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి టీమ్ బ్యాలెన్స్‌ను సెట్ చేసుకోవాలని చూస్తోంది. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్‌ను రిలీజ్ చేస్తుందా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.

# వైభవ్ సూర్యవంశీకి బిగ్ ఛాన్స్..

## ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక..

ఆస్ట్రేలియా పర్యటన కోసం బుధవారం నాడు భారత అండర్-19 జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఆస్ట్రేలియా పర్యటనకు కూడా ఎంపిక చేశారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను చాటేందుకు గొప్ప అవకాశంగా చెప్పవచ్చు. సీఎక్కే తరఫున అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో బీసీసీఐ 17 మంది ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసింది. 5 మంది స్టాండ్‌బై ప్లేయర్ల జాబితాను కూడా సెలక్షన్ ప్యానెల్ ప్రకటించింది. సెప్టెంబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్-19 జట్టు, ఆస్ట్రేలియా అండర్-19 టీంతో 3 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేలా షెడ్యూల్ చేశారు. మల్టీ డే మ్యాచ్ 4 రోజులపాటు జరుగుతుంది. సెప్టెంబర్ 21న మొదటి మ్యాచ్ జరగనుంది. ఈ పర్యటనలో చివరి మల్టీ డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతుంది. %ఖూా%లో అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఇంగ్లాండ్ పర్యటనకు సెలక్ట్ చేయగా.. చారిత్రాత్మక ప్రదర్శన చేసి అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్ 19 జట్టుకు ఆయుష్ మాత్రే సారథిగా వ్యవహరించనున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 100 పరుగులు, 6 లిస్ట్ %ూా% మ్యాచ్‌లలో 132 రన్స్, 8 %ు%20లలో 265 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో ఆడిన 7 మ్యాచ్‌లు (5 వన్డేలు, 2 టెస్టులు)లో వైభవ్ సూర్యవంశీ మొత్తం 445 పరుగులు చేశాడు. ఇందులో 143 పరుగుల చారిత్రాత్మక శతక ఇన్నింగ్స్ కూడా ఉంది. వైభవ్ కేవలం 78 బంతుల్లోనే ఆ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ 10 సిక్సర్లు, 13 ఫోర్లు బాదడం విశేషం.ఆస్ట్రేలియా పర్యటనకు భారత అండర్-19 జట్టుఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, వైభవ్ సూర్యవంశీ, అభిజ్ఞాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), డి. దీపేష్, నమన్ పుష్పక్, రాహుల్ కుమార్,హెనిల్ పటేల్, కిషన్ కుమార్, కనిష్క్ చౌహాన్, %=ా% అంబరీష్, అన్మోల్జీత్ సింగ్, ఖిలాన్ పటేల్, అమన్ చౌహాన్, ఉధవ్ మోహన్.



# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు



పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమా దం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చా డు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు.మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైం ది. దీంతో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.




# ప్రో కబడ్డీ లీగ్‌కు రంగం సిద్ధం

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

# విజయమే లక్ష్యంగా బరిలోకి ఇండియా

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ ఒల్లీ పోప్ బౌలింగ్.. ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ లో ఎలాగైనా నెగ్గాలనే టార్గెట్ తో టీమిండియా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు చాలా మార్పులు చేశాయి. భారత జట్టు గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడిస్తోంది. అలాగే పేసర్లలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిధ్ క్రిష్ణ, ఆకాశ్ దీప్.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్ ను ఆడిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టు నాలుగు మార్పులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించి ఐదు టెస్టుల అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీని 3-1 తో కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరోవైపు నాలుగో టెస్టును అద్భుత పోరాటంతో డ్రాగా ముగించిన భారత్.. సమరోత్సాహంతో ఈ టెస్టును కూడా నెగ్గి, సిరీస్ ను 2-2తో కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు చాలా ఎదురుదెబ్బలు తగిలాయి. సిరీస్ లో 17 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయం కారణంగా దూరమయ్యాడు. గత మ్యాచ్ లో తను భారీ సెంచరీ (140) కూడా చేశాడు. అలాగే ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే తన భిన్న వ్యూహాలతో టీమ్ ను నడిపించాడు. అలాంటి ఆటగాడు దూరం కావడంతో ఇంగ్లాండ్ వెనుకంజలో నిలిచింది. ఇక భీకర పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గాయం కారణంగా దూరమయ్యాడు. నాలుగో టెస్టులో ఆడిన లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ లను కూడా తప్పించారు. ఈ నలుగురి స్థానంలో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జేమీ ఒవర్టన్, గస్ అట్కిన్సన్ లు ఆడుతున్నారు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్ గా ఒల్లీ పోప్ బరిలోకి దిగుతున్నాడు. పిచ్ పై గ్రాస్ ఎక్కువగా ఉంది. దీంతో నలుగురు జెన్యూన్ పేసర్లతో బరిలోకి దిగుతోంది. స్పెషలిస్టు పేసర్ గా లేకుండానే ఆడుతోంది.గత మ్యాచ్ లో ప్రత్యర్థికి 311 పరుగుల ఆధిక్యం సమర్పించుకుని, 0-2తో నిలిచిన దశలో అద్భుతంగా పోరాడి ఆ మ్యాచ్ ను డ్రాగా ముగించింది. శుభమాన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలతో అదరగొట్టారు. అలాగే కేఎల్ రాహుల్ 90 పరుగులతో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో గతానికి భిన్నంగా పేస్ వికెట్ ను రూపొందించారు. దీంతో ఈ మ్యాచ్ లో భారత్ ఎలా ఆడుతుందా.. అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చివరి సారి ఇక్కడ ఆడినప్పుడు భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఈ మ్యాచ్ లో సత్తా చాటాలని ఇండియా భావిస్తోంది.

# ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్

ఇంగ్లాండ్‌తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్‌కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కే ఛాన్స్‌లు ఉన్నాయని పేర్కొన్నాయి.జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం. అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్‌గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్‌లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.కాగా, ఇంగ్లాండ్ తో ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా అన్ని మ్యాచ్‌లు ఆడడని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్‌లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్‌లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్‌లో బుమ్రా బౌలింగ్ లో వేగం కూడా బాగా తగ్గింది. 140 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వేసిన బంతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. హెడింగ్లీలో 42.7శాతం, లార్డ్స్ లో 22.3శాతం, ఓల్డ్ ట్రాఫోర్డ్ లో కేవలం 0.5శాతం బంతులను మాత్రమే 140 కి.మీ కంటే ఎక్కువ వేగంగా వేశాడు. అయితే బౌలింగ్ వేగం తగ్గినప్పటికీ, ఈ సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్‌తో పాటు టీమ్ ఇండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా బుమ్రానే కొనసాగుతున్నాడు. 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ తో ఓవల్ వేదికగా జరగనున్న ఐదో టెస్టు టీమ్ ఇండియాకు అత్యంత కీలకంగా మారింది. ఎందుకంటే 2-1తో ఆతిథ్య జట్టు సిరీస్ లో ముందంజలో ఉంది. ఓవల్‌లో జరగబోయే టెస్టులో గెలిస్తేనే సిరీస్ సిరీస్ సమం అవుతుంది. లేదంటే ఒకవేళ డ్రా అయినా, టీమ్ ఇండియా ఓడినా సిరీస్ ఇంగ్లీష్ జట్టులో ఖాతాలో పడిపోతుంది. ఇలాంటి కీలక మ్యాచ్‌కు బుమ్రా దూరం కానున్నాడనే వార్తలు ఫ్యాన్స్‌ను కలవరపెడుతున్నాయి.



# ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళు ్తంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి




రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.




# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ – కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.



# హైదరాబాద్‌కు మరో మల్టీప్లెక్స్

హైదరాబాద్ నగరంలో సినిమా లవర్స్ కు సినిమాలపై ప్రేమ ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి ఏరియాలో వినోదానికి కొత్త హంగులు అద్దుతూ, ప్రేక్షకులకు ఇంటర్నేషనల్ లెవెల్ అనుభూతి ఇచ్చే థియేటర్లు రెడీ అవుతూనే ఉన్నాయి. అలాంటి క్రమంలోనే ఇప్పుడు నాచారంలో ప్రారంభమైన యూకే సినీప్లెక్స్ అన్నింటికంటే ప్రత్యేకమైనదిగా నిలిచింది. సాధారణ మల్టీప్లెక్స్‌లకి భిన్నంగా, ఈ 4 స్క్రీన్ సినీప్లెక్స్ అనేది విశేషమైన లగ్జరీతో, కొత్తదనాన్ని అనుభూతి ఇచ్చేలా కనిపిస్తోంది. ప్రేక్షకులకు మరింత ప్రీమియం అనుభూతి కలిగించాలనే ఉద్దేశంతో, యూకే సినీప్లెక్స్ సినీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. సీట్లు, రీక్లైనర్లు, కంఫర్ట్ సోఫాలు, హై ఎండ్ ఆట్మాస్ సౌండ్ మరియు లేజర్ ప్రొజెక్షన్ స్క్రీన్లు ఇవన్నీ ప్రేక్షకుడిని బయట ప్రపంచాన్ని మర్చిపోయేలా చేస్తాయి. ఒక్క సినిమా అనుభూతికే కాదు, ఫుడ్ లోనూ కొత్త రుచి ఇక్కడ కనిపిస్తుంది. లైవ్ కౌంటర్లలో వేడి వేడి పిజ్జాలు, రుచికరమైన శాండ్విచ్‌లు, డెజర్ట్‌లు అన్నీ అందుబాటులో ఉన్నాయి. సినీప్లెక్స్‌లో మాత్రమే కాకుండా, బయట ఫాయెర్‌లోనూ చాలా కొత్తదనం కనపడుతుంది. అక్కడే ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కూల్ టైమ్ స్పెండ్ చేయొచ్చు. ఇదంతా మొదలు కావడానికి మద్దతుగా నిలిచినవారు ఇండస్ట్రీలోని ప్రముఖులు. యూకే సినీప్లెక్స్‌ను హైదరాబాద్ సినీ వర్గాల్లో క్రేజీ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ లాంటి వారు ప్రారంభించారు.

# మయసభ ట్రైలర్.. రైజ్ ఆఫ్ ది టైటన్స్..!

టాలీవుడ్ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ దేవా కట్ట నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా మయసభ. ఈ సినిమాను డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేస్తున్నారు. సోనీ లివ్ లో ఈ సినిమా ఆగష్టు 7 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. స్నేహితులుగా ఉన్న ఇద్దరు లీడర్స్ మధ్య మొదలైన రాజకీయ ఆట ఎలా మారింది అన్నదే ఈ మయసభ కథ. ఆది పినిశెట్టి, చైతన్య రావు లీడ్ రోల్స్ లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. మయసభ గట్టిగా సౌండ్ చేసేలా.. ఆమధ్య వచ్చిన టీజర్ తోనే మయసభ ఇదేదో గట్టిగా సౌండ్ చేసేలా ఉందనిపించింది. ఇక ఆ అంచనాలను ఇంకాస్త పెంచుతూ మయసభ ట్రైలర్ వచ్చింది. ఈ ట్రైలర్ చూస్తే ఇంకాస్త డీటైల్స్ ఇచ్చాడు డైరెక్టర్ దేవా కట్ట. ఇద్దరు స్నేహితులు రాజకీయ శత్రువులుగా ఎలా మారారు అన్న కథతో ఈ మయసభ సినిమా వస్తుంది. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి వస్తుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ వచ్చాడు. దేవా కట్టతో రిపబ్లిక్ షూటింగ్ టైం విషయాలను పంచుకున్నారు తేజ్. దేవా కట్ట వర్కింగ్ స్టైల్ గురించి శ్రీకాంత్ అయ్యంగార్ ఐతే టార్చర్ గురించి చెప్పాడు. మయసభ ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఈ




మూవీని ఓటీటీ రిలీజ్ ఎందుకు చేస్తున్నారో కానీ థియేట్రికల్ స్టఫ్ ఉన్న స్టోరీగా ఉంది. రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా.. ఆది పినిశెట్టి, చైతన్య రావు ఇద్దరికీ మంచి పవర్ ఫుల్ రోల్స్ పడ్డాయి. దేవా కట్ట్ స్టోరీ టెల్లింగ్ గురించి తెలిసిందే. ప్రస్థానం సినిమా ఇప్పటికీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఆ డైరెక్టర్ నుంచి వస్తున్న సినిమా కాబట్టి అంచనాలు బాగున్నాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా చెబుతున్నారు. ఐతే తప్పకుండా ఈ మూవీ సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని అర్ధమవుతుంది. దేవా కట్ట నుంచి ఆఫ్టర్ గ్యాప్ వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై మంచి బజ్ ఉంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో ఆయన చేసే సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. సో మయసభ ఎలా ఉంటుందో చూడాలి.




# తనను తిట్టేవాళ్లపై అనసూయ బ్రహ్మాస్త్రం

అవును.. ట్రోలర్స్ పైకి యాంకర్ అనసూయ బ్రహ్మాస్త్రం విసిరారు. విమర్శకులపై ఇది ఎదురే లేని అస్త్రం. కోపం లేకుండా స్పష్టంగాఅంటూ సూటిగా గుండెల్లోకి దూసుకెళ్లే ఒక నోట్ రాసారు. ధైర్యంగా ఉంటే అది అగౌరవమా..? అభిరుచికి తగ్గ దుస్తులు ధరించడం తప్పు అవుతుందా? అని సూటిగా సుత్తి లేకుండా ప్రశ్నించారు. తన గురించి తన కట్టు, బొట్టు, దుస్తుల గురించి విమర్శించే వారిపై ఎలాంటి దూషణలకు దిగకుండా నింపాదిగా, పద్ధతిగా చెప్పాల్సినది చెప్పారు అనసూయ. తాజాగా ఇన్ స్టా మాధ్యమంగా అనసూయ రాసిన నోట్ బ్లాస్ట్ అయింది. తన దుస్తుల ఎంపిక విషయంలో, గ్లామర్ ఎలివేషన్ విషయంలో ప్రజలను తీర్పు చెప్పవద్దని కోరుతూ, తనను లక్ష్యంగా చేసుకునే బదులు తేడాలను ఎలా అంగీకరించాలో నేర్చుకోవాలని అనసూయ సూచించారు. %--%ఇటీవల మౌనంగా ఉంటున్నాను. కానీ దీనికి భిన్నంగా స్పష్టంగా, కోపం లేకుండా మాట్లాడాల్సి వస్తోంది%--% అని అన్నారు. సోషల్ మీడియా ఛానెల్‌లలో తిరుగుతున్న కొందరు మహిళా స్పీకర్లు తనను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. వారెవరో నాకు తెలీకపోయినా నా వ్యక్తిగత విషయాలను స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. నేను ఒక స్త్రీని.. భార్యను.. ఇద్దరు పిల్లల తల్లిని. అయినా నేను నా వ్యక్తిగత అభిరుచికి తగ్గ దుస్తులనే ధరిస్తాను. గ్లామర్ – స్టైల్ –ఆత్మవిశ్వాసం ఎల్లపుడూ నా ఐడెంటిటీని ప్రతిబింబిస్తాయి. ఇది తల్లిగా ఉండటానికి సరిపడదని కొందరు నమ్ముతారు. అయినా ఇది నా ప్రశ్న... తల్లి కావడం అంటే మన నిజమైన స్వభావాన్ని వదులుకోవడమా? నా కుటుంబం – నా భర్త– పిల్లలు.. నేను ఎలా ఉన్నా ప్రేమిస్తారు. వారు నాపై తీర్పు చెప్పరు.. నాకు మద్దతు ఇస్తారు. ఇది చాలా ముఖ్యం. కొందరు ఈ స్థాయిలో బహిరంగంగా ఉండటానికి అలవాటు పడకపోవచ్చు.. అయినా ఎవరి ఎంపికను కూడా తప్పు పట్టవద్దు అని సూచించారు. తన కుమారులు తనను నమ్మకంగా, దయగా, గౌరవంగా, సిగ్గు పడాల్సిన అవసరం లేని మహిళగా చూస్తున్నారని అనసూయ పేర్కొన్నారు.

# ఫ్యున్స్టమే కొట్టినాం :రష్మిక

విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో – అన్ని ఈ టీ–÷–వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి.




Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam,